## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136

RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్


నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం




JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక :164 ఆదివారం, జనవరి 12, 2025 ఎడిటర్: వేణుగోపాల్‌రెడ్డి పేజీలు : 8 వెల: రూ.2



# దారులన్నీ పల్లెలకే..

**సంక్రాంతికి సొంతూళ్లకు పట్నం జనం.. వాహనాలతో కిక్కిరిసిన రోడ్లు**

**బారులు తీరిన విజయవాడ రహదారి.. పలుచోట్ల భారీగా ట్రాఫిక్ జామ్**

**32 కిలోమీటర్ల ప్రయాణానికి 3 గంటలు**

**250కి పైగా ప్రైవేటు బస్సులు, ఇతర వాహనాలపై కేసులు నమోదు**

సంక్రాంతి వచ్చిందంటే సందడే సందడి. పండుగ సంబురాలను సొంతూరులో జరుపుకోవడానికి పట్నం వాసులు పల్లె బాట పట్టారు. వరుస సెలవులు రావడంతో ఉద్యోగులు, పిల్లలు అందరూ ఊర్లకు పయనమయ్యారు. బారులు తీరిన బస్సులు.. కిక్కిరిసిన ప్రయాణికులతో బస్‌స్టేషన్లు, రైల్వే స్టేషన్లు జనంతో నిండిపోయాయి. మహాత్మాగాంధీ బస్‌స్టేషన్ (ఎంజీబీఎస్), జూబ్లీ బస్‌స్టేషన్(జేబీఎస)లలో అడుగు తీస్తే అడుగుపెట్టలేని పరిస్థితి కనిపిస్తోంది. సికింద్రాబాద్, కాచిగూడ, నాంపల్లి రైల్వే స్టేషన్లు కూడా జనంతో కిక్కిరిసిపోతున్నాయి. ఇక ప్రైవేటు వాహనాలు, సొంత వాహనాల్లో పల్లెలకు పోయే ప్రయాణికులతో నగర శివార్లలోని రోడ్లన్నీ రద్దీగా మారాయి. ఉప్పల్ క్రాస్ రోడ్స్, ఆరాంఘర్, ఎల్బీనగర్ క్రాస్ రోడ్స్, కేపీహెచ్‌బీ, బోయిన్‌పల్లి, గచ్చిబౌలి ప్రాంతాల నుంచి టీజీఎసఆర్టీసీ ప్రత్యేక సర్వీసులను నడుపుతోంది. పండుగ పేరిట ఆర్టీసీ బస్సుల్లో 50% చార్జీలు పెంచడంపై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆయా బస్‌స్టేషన్లకు చేరుకోవడానికి హైదరాబాద్ వాసులు మెట్రో రైళ్లను ఆశ్రయించడంతో.. వాటిల్లోనూ ప్రయాణికుల రద్దీ రోజువారీ కంటే రెట్టింపుగా కనిపిస్తోంది. ప్రధానంగా ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లే దారుల్లో వాహనాలు పెద్ద ఎత్తున బారులు తీరడంతో అక్కడక్కడ ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. శనివారం హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి (ఎన్‌హెచ్-65) కార్లతో కిక్కిరిసింది. నిమిషానికి సగటున 75-80 కార్లు వెళ్లాయి. జాతీయ రహదారిపై ఒక పాయింట్ వద్ద నిల్చొని పరిలించగా.. ఈ కార్ల ప్రవాహం లెక్క తేలింది. హైదరాబాద్-విజయవాడ రహదారిలో ఉన్న పంతంగి, కొర్లపహాడ్, చిల్లకల్లు, కీసర టోల్ ప్లాజాల వద్ద వేలాది వాహనాలు బారులు తీరాయి. ఒక్కోటోల్ ప్లాజాలో సగటున 16 గేట్లు ఉంటే.. వాటిలో 10కి పైగా విజయవాడ రహదారికి వెళ్లే వాహనాలను

(మిగతా 2వ పేజీలో)

# కొత్త కంపెనీలను పిలవండి



- మద్యం సరఫరాపై ఎక్సైజ్ శాఖకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం
- మద్యం రేట్ల పెంపు విషయంలో కంపెనీల ఒత్తిళ్లకు తలొగ్గేది లేదు
- ధరల నిర్ణాయక కమిటీ నివేదికను వీలైనంత త్వరగా తెప్పించండి
- మద్యం విషయంలో ప్రభుత్వానికి చెడ్డపేరు రాకుండా చూడాలి
- గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా భూగర్భ విద్యుత్ లైన్లు వేయాలి
- దీనిపై వివిధ దేశాల్లో అత్యున్నత విధానాలను పరిశీలించండి
- ఎక్సైజ్, విద్యుత్ శాఖలపై వేర్వేరుగా సీఎం సమీక్షలు

హైదరాబాద్: రాష్ట్రంలో మద్యం సరఫరా చేయడం కోసం కొత్త కంపెనీలను ఆహ్వానించాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మద్యం సరఫరా కంపెనీలను ఎంపిక చేసేందుకు నోటిఫికేషన్ జారీ చేసి, దరఖాస్తులు స్వీకరించాలని.. ఇందుకోసం కనీసం నెల రోజులు గడువు ఇవ్వాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న కంపెనీల నాణ్యత ప్రమాణాలు, సరఫరా సామర్థ్యాన్ని పరిశీలించి పారదర్శకంగా ఎంపిక చేయాలని.. ఇప్పటికే సరఫరా చేస్తున్న కంపెనీల కోసం సులభతర వాణిజ్య విధానం అనుసరించాలని స్పష్టం చేశారు. మద్యం విషయంలో ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చేలా వ్యవహరించవద్దని హెచ్చరించారు. శనివారం సాయంత్రం జూబ్లీహిల్స్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎక్సైజ్ శాఖపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్షించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఎక్సైజ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఉన్నతాధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. యునైటెడ్ బ్రూవరీస్ (యూబీ) కంపెనీ బీర్ల ధరల పెంపు డిమాండ్, బకాయిలు చెల్లించనందున తెలంగాణలో తమ బ్రాండ్ మద్యాన్ని సరఫరా చేయబోమని ప్రభుత్వానికి లేఖ రాసిన అంశంపై చర్చించినట్టు తెలిసింది.

### కంపెనీల ఒత్తిడికి తలొగ్గేది లేదు

యూబీ కంపెనీ వాదనను అధికారులు వివరించగా.. మద్యం కంపెనీల ఒత్తిడికి తలొగ్గేది లేదని సీఎం స్పష్టం చేశారు. ఈ క్రమంలో పొరుగునే ఉన్న ఏపీ, మహారా ష్ట్రలతోపాటు ఇతర రాష్ట్రాల్లో ఉన్న రేట్లను పరిశీలించాలని సూచించారు. కంపెనీలకు ఇచ్చే రేట్లను హైకోర్టు రిటైర్డ్ జడ్జి నేతృత్వంలోని ధరల నిర్ణాయక కమిటీ నిర్ధారిస్తుందని, ఆ కమిటీ నిర్ణయం తీసుకోవాల్సి ఉందని గుర్తు చేశారు. ఆ కమిటీ తన నివేదికను త్వరగా ఇచ్చేలా చూడాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి క్రమం తప్పకుండా ఎక్సైజ్ బిల్లులు చెల్లిస్తున్నామన్నారు. గత ప్రభుత్వ హయాంలోని బకాయిలను కూడా క్రమంగా క్లియర్ చేయాలని అధికారులను ఆదేశించారు. గతంలో మద్యం తయారీ, సరఫరా కోసం ఐదు సంస్థలకు అనుమతినిచ్చి, నిలిపివేసిన నేపథ్యంలో ఇప్పుడు వాటి గురించి పరిశీలించాలని సీఎం సూచించినట్టు సమాచారం. అయితే ఈ ఐదు సంస్థల్లో ఒక సంస్థకు డిస్టిలరీ ఏర్పాటుతోపాటు

(మిగతా 2వ పేజీలో)



# 10 లక్షల కోట్ల పెట్టుబడులు

- హరిత ఇంధన రంగంలోకి వస్తున్నాయి
- 1. 85 లక్షల కోట్లతో గ్రీన్ హైడ్రోజన్ హబ్
- పూడిమడకలో ఏర్పాటుచేస్తున్న ఎన్టీపీసీ
- రాష్ట్రంలోని అన్ని ఇళ్లకూ సౌర ఫలకాలు
- 5 వేల విద్యుత్ చార్జింగ్ స్టేషన్లు,
- బ్యాటరీ శ్వాపింగ్ సదుపాయాల ఏర్పాటు
- త్వరలో 'హ్యాపీ సండే': చంద్రబాబు

అమరావతి, జనవరి 11 : కనీవిని ఎరుగని రీతిలో హరిత ఇంధన రంగంలో రాష్ట్రానికి రూ.పది లక్షల కోట్ల పెట్టుబడులు రానున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా, కంప్రెస్డ్ బయో గ్యాస్, సౌర, పవన, పంప్డ్ స్టోరేజీ తదితర రంగాల్లో ఇంత భారీ పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. ఇందులో మొదటి భారీ పెట్టుబడిగా విశాఖపట్నం వద్ద పూడిమడకలో కేంద్ర ప్రభుత్వ సంస్థ ఎన్టీపీసీ భాగస్వామ్యంతో రూ.లక్షా ఎనభై ఐదు వేల కోట్ల పెట్టుబడితో గ్రీన్ హైడ్రోజన్ హబ్ ఏర్పాటు కాబోతోందని, దీనికి ప్రధాని మోదీ ఇటీవల శంకుస్థాపన చేశారని వివరించారు. శనివారం ఆయన ఇక్కడి టీడీపీ కేంద్ర కార్యాలయంలో

(మిగతా 2వ పేజీలో)

# సంక్రాంతి నుంచి సంక్షేమరాజ్యం

- 26 నుంచి సంక్షేమ పథకాలకు శ్రీకారం
- అర్హులకు ఎన్ని లక్షల తెల్లకార్డులైనా ఇస్తాం
- భూభారతితో రైతు భూముల సర్వే యోచన
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి



ఖమ్మం, జనవరి 11 : రాష్ట్రంలో సంక్రాంతి నుంచి సంక్షేమరాజ్యం రాబోతోందని రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ నెల 26న గణతంత్ర దినోత్సవం నుంచి సంక్షేమ పథకాలకు శ్రీకారం చుడతామన్నారు. ఖమ్మంలో ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామసభలు నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేసి అర్హులకు జనవరి 26నుంచి పథకాలు అమలు చేస్తామని స్పష్టం చేశారు. అర్హులైన పేదలకు ఎన్ని లక్షల తెల్లకార్డులైనా ఇస్తామని తెలిపారు. రైతుభరోసా కింద రూ.12వేలు 26 నుంచే ఇవ్వబోతున్నామని

(మిగతా 2వ పేజీలో)



## కొండపోచమ్మసాగర్ మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలి: కేసీఆర్

**మృతుల కుటుంబాలకు 15 లక్షల పరిహారం ఇవ్వాలి: హరీశ్**

**ప్రభుత్వం తగు ఆర్థికసాయం చేయాలి: కేటీఆర్, కవిత**

**ఘటనపై కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ దిగ్భ్రాంతి**

## సోన్‌మార్గ్ టన్నెల్ ప్రారంభం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నా: మోదీ



# కొత్త కంపెనీలను పిలవండి



మద్యం తయారీకి గతంలో అనుమతినిచ్చారు. విమర్శలు రావడంతో అనుమతులను నిలిపివేశారు. ఇప్పుడు సీఎం ఆదేశాలతో పునః పరిశీలించే అవకాశం ఉందని అధికార వర్గాలు చెబుతున్నాయి.

### హైదరాబాద్ అంతటా భూగర్భ విద్యుత్ కేబుల్స్

గ్రేటర్ హైదరాబాద్‌లో, ఔటర్ రింగ్ రోడ్డు లోపలి ప్రాంతమంతా పూర్తిగా భూగర్భ విద్యుత్ కేబుళ్లు వేసే అంశంపై అధ్యయనం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. దీనితో విద్యుత్ చౌర్యాన్ని అరికట్టడమేకాక, విద్యుత్ అంతరాయాలను కూడా అధిగమించడానికి వీలవుతుందని సూచించారు. దీనికి సంబంధించి వివిధ దేశాల్లోని ఉత్తమ విధానాలను పరిశీలించాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. రాష్ట్ర రాజధాని నగరంలో వేసే భూగర్భ విద్యుత్ కేబుల్ వ్యవస్థ దేశంలోనే అత్యు త్తమంగా ఉండాలని పేర్కొన్నారు. విద్యుత్ మాత్రమే గాక.. వివిధ రకాల కేబుళ్లు కూడా అండర్ గ్రౌండ్‌లోనే ఉండేలా ప్రత్యామ్నాయాలను పరిశీలించాలని ఆదేశించారు. శనివారం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో 'క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ%-% 2025' పాలసీని ఆవిష్కరించిన అనంతరం విద్యుత్ రంగంపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఉన్నతాధికారులతో సీఎం సమీక్షించారు.

### ప్రభుత్వ భవనాలపై సోలార్ ప్లాంట్లు

రాష్ట్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు, భవనాలు, పాఠశాలలపై సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు వెంటనే చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. ఈ మేరకు కంపెనీలను ఆహ్వానించి, ఏ విధానంలో వారికి పనులు అప్పగించాలనే అంశంపై ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆదివాసీ గూడేలలో గృహాలకు సోలార్ విద్యుత్, సోలార్ పంపుసెట్లు ఉచితంగా అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అటవీ, గిరిజన సంక్షేమం, ఇతర శాఖలతో సమావేశమై నివేదిక రూపొందించాలన్నారు. ఇక రానున్న వేసవిలో విద్యుత్ సరఫరాకు ఇబ్బంది లేకుండా పక్కా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు. గత ఏడాది మార్చిలో రాష్ట్రంలో విద్యుత్ గరిష్ట(పీక్) డిమాండ్ 15,623 మెగావాట్లకు చేరిందని.. అది ఈసారి 16,877 మెగావాట్లకు చేరుతుందని అంచనా వేశామని అధికారులు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. దీనితో గరిష్ట విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా విద్యుదుత్పత్తి, సరఫరా ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని సీఎం సూచించారు.

# 10 లక్షల కోట్ల పెట్టుబడులు

మీడియాతో మాట్లాడారు. పలు రంగాల్లో కొత్త ఆలోచనల దిశగా తమ ప్రభుత్వం అడుగులు వేస్తున్న అంశాలను వివరించారు. ఆయన చెప్పిన అంశాలు సంక్షిప్తంగా....

### గ్రీన్ హైడ్రోజన్ హబ్

"పూర్తిగా హరిత ఇంధనంతోనే ఇక్కడ హైడ్రోజన్ తయారవుతుంది. సముద్రపు నీటిని రసాయనిక ప్రక్రియ ద్వారా విడగొట్టి గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేస్తారు. ఈ హబ్‌లో రసాయనాలు, ఎరువులు వంటివి తయారుచేసి ఎగుమతి చేస్తారు. హరిత ఇంధనంతో తయారైన రసాయనాలు, ఎరువులకు విదేశాల్లో డిమాండ్ ఉంది. దీనికి పొరుగునే ఉన్న ఎన్టీపీసీ ?థర్మల్ విద్యుత్ కేంద్రంలో బొగ్గు మండించడం వల్ల వెలువడే కార్బన్ డై ఆక్సైడ్‌నూ ఈ ప్లాంట్‌లో హైడ్రోజన్ తయారీకి వాడతారు. దీనివల్ల వాతావరణంలోకి విడుదలయ్యే కర్బన ఉద్గారాలు తగ్గిపోతాయి. సంప్రదాయ విద్యుత్‌తో కాకుండా హైడ్రోజన్‌తో ఉక్కు, అల్యూమినియం తయారుచేయడం వల్ల ఆ సమయంలో వెలువడే వేడి కూడా తగ్గుతుంది. దీనివల్ల వాతావరణ కాలుష్యం తగ్గుతుంది. పర్యావరణాన్ని కాపాడటంలో మన దేశ లక్ష్యాలను సాధించడానికి ఇది ఉపయోగపడుతుంది. గ్రీన్ కో కంపెనీ కాకినాడలో నాగార్జున ఫెర్టిలైజర్స్ కంపెనీని టేకోవర్ చేసి గ్రీన్ అమ్మోనియా తయారుచేసి ఎగుమతి చేయబోతోంది. సౌర, పవన, పంప్డ్ స్టోరేజీ ద్వారా ఉత్పత్తి అయిన పునరుత్పాదక విద్యుత్‌ను కాకినాడ తీసుకువచ్చి దాని ద్వారా గ్రీన్ అమ్మోనియా తయారు చేస్తారు. ఈ ప్లాంట్‌పై ఈ కంపెనీ రూ.25వేల కోట్లు పెట్టుబడి పెట్టబోతోంది"

### రిలయన్స్ బయో గ్యాస్ కేంద్రాలు

"రిలయన్స్ సంస్థ రాష్ట్రంలో 500 కంప్రెస్డ్ బయో గ్యాస్ కేంద్రాలు ఏర్పాటు చేయబోతోంది. ఒక్కోటీ రూ.130 కోట్ల పెట్టుబడితో పెట్టనున్నారు. వృ?థా భూముల్లో గడ్డి పెంచి దానిద్వారా ఈ కేంద్రాల్లో బయోగ్యాస్ ఉత్పత్తి చేస్తారు. రైతుల నుంచి భూమిని కౌలుకు తీసుకుంటారు. ఎకరానికి ఏడాదికి రూ.30వేలు కౌలు ఇస్తారు. బయోగ్యాస్ తయారీలో ఉత్పత్తయ్యే వృ?థా పదార్థం ఎరువుగా వినియోగించి భూసారం పెంచడానికి వాడుకొనే వీలుంది. ఈ కేంద్రాల ఏర్పాటు ద్వారా పెద్ద ఎత్తున ఉద్యోగాలు కూడా వస్తాయి"

### కుప్పంలో బ్యాటరీ శ్వాపింగ్ చార్జింగ్ పథకం

"కుప్పం నియోజకవర్గంలో ప్రతిఇంటి మీదా సౌర విద్యుత్ ఉత్పత్తి కోసం సౌర ఫలకాలు ఏర్పాటు చేస్తున్నారు. ఈ ఇళ్లలో విద్యుత్ వాహనాల బ్యాటరీలను చార్జింగ్ చేయించుకోవడానికి బెంగళూరుకు చెందిన సంస్థ ముందుకొచ్చింది. చార్జింగ్ అయిన బ్యాటరీలను విద్యుత్ వాహనాల్లో వినియోగించుకోవడానికి అద్దెకు ఇస్తుంది. విద్యుత్ వాహనాలను వాడేవారు తమ బ్యాటరీలో చార్జింగ్ అయిపోయిన వెంటనే ఈ సంస్థకు దానిని ఇస్తే, ఫుల్ చార్జింగ్ ఉన్న మరో బ్యాటరీ అద్దెకు ఇస్తారు. అలా అవసరం వచ్చినప్పుడల్లా బ్యాటరీలు మార్చుకోవచ్చు. దీనికి ఆ సంస్థ కొంత మొత్తం వసూలు చేస్తుంది. దీనికోసం తమ వద్ద వేల సంఖ్యలో ఉన్న బ్యాటరీలను కుప్పం నియోజకవర్గంలోని ఇళ్లలో చార్జింగ్ చేయించుకొని దానికి ఆ ఇంటివారికి ఆ సంస్థ కొంత మొత్తం చెల్లిస్తుంది. ఆ ఇంటి యజమానికి ఇది అదనపు ఆదాయం తెచ్చిపెడుతుంది. సౌర ఫలకాల వల్ల ఉచిత విద్యుత్ వస్తే దానిని చార్జింగ్‌కు వాడుకోవడం వల్ల అదనపు ఆదాయం వస్తుంది. కుప్పంలో దీనిని ప్రయోగాత్మకంగా అమలు చేసి బాగుంటే రాష్ట్రం అంతా విస్తరిస్తారు"

### ప్రతి ఇంటికీ సౌర ఫలకాలు

"ప్రభుత్వ ఖర్చుతో ప్రతిఇంటికీ సౌర ఫలకాలు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ఆలోచనలు చేస్తోంది. సూర్యఘర్ ప?థకం కింద ప్రస్తుతం ఈ ఫలకాల ఏర్పాటుకు కేంద్రం సబ్సిడీ ఇస్తోంది. ఎస్సీ ఎస్టీ వర్గాల వారికి ప్రభుత్వం మొత్తం ఖర్చు భరించి వారి ఇళ్లపై సౌర ఫలకాలు ఏర్పాటు చేయిస్తోంది. తాజాగా అన్ని వర్గాలవారి ఇళ్లపైనా వీటిని ఏర్పాటు చేయడంపై యోచిస్తున్నారు. ప్రభుత్వం తన ఖర్చుతో వీటిని ఏర్పాటు చేస్తుంది. వీటి ద్వారా తయారయ్యే విద్యుత్‌లో కొంత భాగం ప్రభుత్వం తీసుకుంటుంది. ప్రభుత్వం పెట్టిన పెట్టుబడి తిరిగి వచ్చేవరకూ తీసుకొని, తర్వాత మొత్తం యూనిట్‌ను ఇంటి యజమానికి అప్పగించేస్తారు.



అప్పటినుంచి మొత్తం విద్యుత్ యజమానికే చెందుతుంది. సుమారుగా ఐదేళ్లపాటు కొంత వాటా విద్యుత్‌ను ప్రభుత్వం తీసుకొనే అవకాశం ఉంది. దీనివల్ల ప్రభుత్వానికి తక్కువ ధరకు వచ్చే సౌర విద్యుత్ లభ్యత పెరుగుతుంది"

### బ్యాటరీ చార్జింగ్ స్టేషన్లు

"విద్యుత్ వాహనాలకు ఉపయోగపడేలా రాష్ట్రవ్యాప్తంగా 5వేల చార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది. దీనితోపాటు రాష్ట్రవ్యాప్తంగా ఫుల్‌చార్జింగ్ బ్యాటరీని అప్పటికప్పుడు మార్చుకొనే శ్వాపింగ్ కేంద్రాలు కూడా ఏర్పాటు చేయబోతున్నాం"

### మరికొన్ని కొత్త ఆలోచనలు...

"ప్రభుత్వపరంగా మరికొన్ని కొత్త ఆలోచనలు చేస్తు న్నాం. కుప్పం నియోజకవర్గంలో వినికిడి సమస్యలు, మానసిక ఎదుగుదల సమస్యలు, మాట్లాడటంలో సమస్యలు ఉన్న పిల్లలకు వివిధ అంశాలను యాప్‌ల సహాయంతో నేర్పే టెక్నాలజీని ఒక సంస్థ తెచ్చింది. దానిని కొన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో వాడి చూస్తున్నాం. ఇది బాగుందని, ఉపయోగకరంగా ఉందని అంగన్‌వాడీ కార్యకర్తలు చెబుతున్నారు. ఫలితాలు బాగుంటే రాష్ట్రం అంతా అమలు చేస్తాం. ఆర్గానిక్‌ఉత్పత్తులు ఏ పొలంలో, ఏ ప్రాంతంలో పండాయో తెలిపే కొత్త టెక్నాలజీని ఒక సంస్థ తెచ్చింది. ప్యాకింగ్‌పై ఉన్నగుర్తులను ఫొటో తీస్తే అది ఏ ఊరి పొలంలో పండిందో ఆ టెక్నాలజీ చెబుతుంది. రాష్ట్రంలో సుమారుగా పదివేల ఎకరాల భూమికి ఆర్గానిక్ పంటలు పండించడానికి సర్టిఫికెట్ అనుమతి ఉంది. ఈ విస్తీర్ణం ఇంకా పెంచడానికి ప్రయత్నిస్తున్నాం. సర్టిఫైడ్ పంటలను కొనుగోలు చేయడానికి చాలా సంస్థలు ముందుకొస్తున్నాయి. రాష్ట్రాన్ని మార్కెట్ చేయడానికే దావోస్ పర్యటనకు వెళుతున్నాను. ఇక్కడ ఉన్న అవకాశాలను అక్కడకు వచ్చినవారికి వివరిస్తాం. కంపెనీల యాజమాన్యాలతో నెట్‌వర్కింగ్ చేసుకొని రాష్ట్రానికి ఆహ్వానిస్తాం".

# మహా కుంభ మేళాకు వేళాయె!

## రేపటి నుంచే అతి పెద్ద హిందూ ఉత్సవం
## 144 ఏళ్లకొకసారి వచ్చే ఆధ్యాత్మిక సమ్మేళనం
## 45 రోజులు త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు
## 40 కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా
## ప్రయాగ్‌రాజ్‌లో ఆధ్యాత్మిక శోభ

మహా కుంభమేళా..! ప్రపంచంలోనే అతి పెద్ద హిందూ ఉత్సవం! ఆధ్యాత్మిక పరిమళాలు వెదజల్లే మహోత్తర సమ్మేళనం! ఆహ్వానం లేకుండానే కోట్లాదిమంది హాజరయ్యే వేడుక! భారతీయ ఆధ్యాత్మికతకు, ఆత్మకు ప్రతిరూపంగా భావించే 'మహా కుంభమేళా'కు ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ సిద్ధమైంది. సోమవారం నుంచి ఫిబ్రవరి 26 వరకూ 45 రోజులపాటు గంగా, యమున, సరస్వతి నదుల సంగమ ప్రాంతంలో మహా కుంభమేళా జరగనుంది. జనవరి 13న పుష్య పౌర్ణమి స్నానంతో ప్రారంభమయ్యే ఈ బృహత్తర క్రతువు ఫిబ్రవరి 26 మహా శివరాత్రి నాడు ముగుస్తుంది. 144 ఏళ్లకు ఒక్కసారి వచ్చే అరుదైన వేడుక కావడంతో యూపీ ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. ప్రయాగ్‌రాజ్‌ను యోగి సర్కార్ సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతోంది. పట్టణంలో అడుగు పెట్టిన చోటు నుంచే ఆధ్యాత్మిక



శోభ వెల్లివిరుస్తోంది. దాదాపు ప్రతి కూడలిలో గజ్జెలు, ఢమరుకం వంటి చిహ్నాలను ఉంచింది. గోడలకు పెయింటింగులు వేయించింది! విద్యుత్తు, ఇతర స్తంభాలకు త్రినేత్రం తదితర సొబగులను అద్దింది. నెలన్నరపాటు పుణ్య స్నానాలు ఆచరించేందుకు దాదాపు 40 కోట్ల మంది భక్తులు, యాత్రికులు వస్తారని యూపీ సర్కారు అంచనా వేస్తోంది. త్రివేణి సంగమానికి ఇరువైపులా దాదాపు 4 వేల హెక్టార్లలో సౌకర్యాలు కల్పిస్తోంది.





హైదరాబాద్ లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ మణికొండ బ్రాంచ్ ప్రిన్సిపాల్ నరేందర్ రెడ్డి ఆధ్వర్యం లో స్కూల్ స్టాఫ్ మరియు పేరెంట్స్ తో కలిసి సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు

# దారులన్నీ పల్లెలకే..

అనుమతించారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పంతంగి టోల్‌గేట్ మీదుగా రెండు రోజుల్లో లక్షా 50 వేల వాహనాలు వెళ్లినట్లు టోల్‌గేట్ ఏజెన్సీ నిర్వాహకులు తెలిపారు. ఒక్క శనివారం రోజే 90,000 వాహనాల్లో ఏపీవైపు ప్రజలు వెళ్లారు. బీబీనగర్ మండలం గూడూరు, జోగుళాంబ గద్వాల జిల్లాలోని పుల్లూరు, మెదక్ జిల్లా తూప్రాన్ టోల్‌ప్లాజాల వద్దా భారీగా వాహనాల రద్దీ కనిపించింది.

### 32 కిలోమీటర్ల ప్రయాణానికి 3 గంటలు

పెద్దఅంబర్‌పేట నుంచి చౌటుప్పల్ వరకు 32 కిలోమీటర్ల మార్గంలో ప్రయాణానికి మూడు గంటల సమయం పట్టిందని ఓ ప్రయాణికుడు వాపోయారు. అబ్దుల్లాపూర్‌మెట్ వద్ద రోడ్డు ఇరుకుగా ఉండటంతో వాహనాలు నెమ్మదించాయి. ట్రాఫిక్ సాఫీగా సాగేలా పోలీసులు చర్యలు తీసుకున్నారు. రాచకొండ సీపీ సుధీర్‌బాబు స్వయంగా రంగంలోకి దిగి ట్రాఫిక్ క్రమబద్ధీకరణను పర్యవేక్షించారు. చౌటుప్పల్, సూర్యాపేట పట్టణంలో ఎన్‌హెచ్-65పై ఫ్లైఓవర్లు నిర్మిస్తున్నందున ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్ భారీగా స్తంభించింది. గత ఏడాదితో పోల్చితే ఏపీ వైపు వెళ్లే వాహనాల సంఖ్య 30్న పెరిగినట్లు పోలీసు అధికారులు పేర్కొన్నారు. వాహనాల రాకపోకలకు ఎటువంటి ఇబ్బంది కలగకుం డా పకడ్బందీ ఏర్పాటుచేసినట్లు పేర్కొన్నారు. పండుగ సందర్భంగా సికింద్రాబాద్ పరిసరాల నుంచి చర్లపల్లి టెర్మినల్‌కు వెళ్లి వచ్చేందుకు ఆర్టీసీ 146 సీటీ బస్సులను నడుపుతోంది. ఇక పండుగ కోసం రెండు నెలల ముందుగానే రైళ్లలో వెళ్లడానికి రిజర్వేషన్ కోసం ప్రయత్నిస్తే దొరకకపోవడంతో ప్రయాణికులకు అవస్థ లు తప్పడం లేదు. మరోవైపు.. నిబంధనలు ఉల్లంఘి స్తూ తిరుగు తున్న 250కిపైగా ప్రైవేటు బస్సులు, ఇత ర వాహనాలపై కేసులు నమోదు చేసినట్లు రవాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్ తెలిపారు.

## కొండపోచమ్మసాగర్ మృతుల
## కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలి: కేసీఆర్

హైదరాబాద్ , జనవరి 11 : కొండపోచమ్మసాగర్ జలాశయంలో మునిగి ఐదుగురు యువకులు మరణించడం పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలన్నారు. మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. కొండపోచమ్మ సాగర్‌లో యువకుల మృతి పట్ల కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి, హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్ర దిగ్భ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా రిజర్వాయర్ పరిసర ప్రాంతాల్లో పటిష్ట ఏర్పాట్లు చేయాలని సిద్దిపేట పోలీసు కమిషనర్‌కు సూచించారు. మృతుల కుటుంబాలను అన్ని విధాలా ఆదుకోవాలని వారు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కొండపోచమ్మ సాగర్ జలాశయంలో యువకుల మృతి తన హృదయాన్ని కలచివేసిందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. మృతుల కుటుంబాలకు 15 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత యువకుల మృతి ఘటన పట్ల ఆవే దన వ్యక్తం చేశారు. విషాదంలో ఉన్న మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తగు ఆర్థిక సాయం చేయాలని వారు వేర్వేరు ప్రకటనల్లో డిమాండ్ చేశారు. జలాశయాల పరిసర ప్రాంతాల్లో తగు రక్షణ చర్యలు తీసుకోకపోవడం వల్ల ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయన్నారు.

# సంక్రాంతి నుంచి సంక్షేమరాజ్యం

తెలిపారు. గ్రామసభల్లోనే కొండలు, గుట్టలు, సాగుచేయని భూములు, రియల 'ఎస్టేట్‌గా మారిన భూములను గుర్తించి తొలగిస్తామని స్పష్టం చేశా రు. పేదలకు ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమాన్ని కూడా 26 నుంచే అమలు చేయబోతున్నాట్లు తెలిపారు.

## సోన్‌మార్గ్ టన్నెల్ ప్రారంభం కోసం
## ఆసక్తిగా ఎదురుచూస్తున్నా: మోదీ

న్యూఢిల్లీ: జమ్మూకశ్మీర్‌లోని సోన్‌మార్గ్ ప్రాంతంలో రూ.2,700 కోట్లతో చేపట్టిన 'జడ్ మోడ్' టన్నెల్ ప్రాజెక్టు పూర్తి కావడంతో ఈనెల 13న ఈ టన్నెల్‌ను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించనున్నారు. ఈ టన్నెల్ నిర్మాణాన్ని పర్యవేక్షించిన జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఇందుకు సంబంధించి పెట్టిన ఒక పోస్టుపై ప్రధాని మోదీ వెంటనే స్పందించారు. టన్నెల్ ప్రారంభోత్సవానికి తాను ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్టు మోదీ ట్వీట్ చేశారు. టన్నెల్ అందుబాటులోకి వస్తే పర్యాటకం, స్థానికంగా కలిగే ఆర్థిక ప్రయోజనాలను చక్కగా వివరించారని సీఎంను అభినందించారు. టన్నెల్ ఫొటోలు, వీడియోలు చాలా బాగున్నాయని కూడా ప్రశంసించారు. దీనికి మందు, ఒమర్ అబ్దుల్లా సోన్‌మార్గ్ టన్నెల్ ఫొటోలు, టన్నెల్ ప్రయోజనాలను వివరిస్తూ ఒక ట్వీట్ పెట్టారు. "ప్రధాని సోమవారంనాడు సోన్‌మార్గ్ విచ్చేస్తున్నందున సన్నాహకాలను సమీక్షించేందుకు ఇక్కడ పర్యటించాను. జడ్ మోడ్ టన్నెల్ ఏడాదంతా తెరిచే ఉంటుంది. చలికాలంలో స్థానికులు ఈప్రాంతం విడిచి వెళ్లనక్కరలేదు. శ్రీనగర్ నుంచి కార్గిల్/లెహ్‌కు ప్రయాణాన్ని సులభతరం చేస్తుంది. దీంతోపాటు సోన్‌మార్గ్ టన్నెల్ పర్యాటకులకు ఎంతో అహ్లాదం కలిగిస్తుంది" అని పేర్కొన్నారు. కొండచరియలు విరిగిపడటం, మంచు కారణంగా రాకపోకల సమస్యను దృష్టిలో ఉంచుకుని 12 కిలోమీటర్ల రహదారిని సొరంగ మార్గంలో నిర్మించారు. ఇది సముద్ర మట్టానికి 8,650 అడుగుల ఎత్తులో ఉంటుంది.

## ఈనెల 14న చేర్యూకర్ లో ముగ్గుల పోటీలు



వెల్దండ,జనవరి,12(జనసముద్రం న్యూస్)మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలే పండుగలు సంక్రాంతి పర్వదినాన్ని పురస్కారించుకొని వెల్దండ మండలంలోని చేర్యూకర్ గ్రామంలో ఈనెల 14న మంగళవారం ఉదయం,మాజీ వార్డ్ మెంబర్ కేశమని భాష గౌడు ఆధ్వర్యంలో ఈదమ్మ మాంధాత దేవాలయం వద్ద మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుంది వివాహకులు తెలిపారు,అలాగే ముగ్గుల పోటీలో గెలుపొందిన వారికి ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులు అందజేయడం జరుగుతుంది తెలియజేశారు



## మంచినీటి పైపులైన్ మరమ్మతులు చేయించిన కౌన్సిలర్ పంగరెక్క స్వామి

యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి. 11,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణములో జంఖన్న గూడెం పైప్ లైన్ లీకుల మయంగా మారింది. ఖాజీమహల్ దర్గా కామన్ లో మంచి నీటి పైపు పగిలి నీళ్లు మొత్తం జలమైయంగా తయారయింది. ప్రజలు నడవడానికి చాలా ఇబ్బంది పడుతుంటే మున్సపల్ సిబ్బందితో లీకులు జరిగిన ప్రాంతంలో కౌన్సిలర్ పంగరెక్క స్వామి మరమ్మత్తులు చేయించారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు ఇట్టబోయిన సబిత గోపాల్,కౌన్సిలర్ పంగరెక్క స్వామి,మున్సిపల్ సిబ్బంది మరియు వాటర్ మెన్ కృష్ణ వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.





## మెమ్స్ ఫేమస్ మెన్స్ జోన్" నూతన బట్టల షాప్ ను ప్రారంభించిన మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి

జనసముద్రం న్యూస్ జనవరి 12 హుజూర్ నగర్ నియోజకవర్గ ఆర్సి అలవాల రవికుమార్ హుజూర్ నగర్ మెయిన్ రోడ్డులో శివ రాజ్ యాజమాన్యంలో ఐసీఐసిఐ(%×ఎఅఎఅ%) బ్యాంకు ఎదురుగా నూతన బట్టల షాప్ నూ ప్రారంభించిన మున్సిపాలిటీ మాజీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్,మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అట్లూరి హరిబాబు గారు,ఆత్కూరి రమేష్ గారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రాండెడ్ బట్టలకు దూర ప్రాంతాలు హైదరాబాద్, వరంగల్,ఖమ్మం వంటి నగరాలకు వెళ్లకుండా హుజూర్ నగర్ లోకల్ లోనే బ్రాండెడ్ బట్టలు లభ్యమయ్య విధంగా హుజూర్ నగర్ ప్రాంతంలో లభించడం హర్షణీయమని ,ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా పార్కింగ్ సదుపాయాలు ఏర్పాటు చేసుకుని, వ్యాపారాలు నిర్వహించుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ 25 వార్డు కంటెస్టడ్ కౌన్సిలర్ సులువ చంద్రశేఖర్, మాల మహానాడు నియోజకవర్గం అధ్యక్షులు దగ్గుపాటి బాబురావు ,టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రెడపంగు రాము, టౌన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కస్తాల సైదులు,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ప్రచార కార్యదర్శి కస్తాల రవీందర్, 3 వార్డ్ బూత్ అధ్యక్షులు పగిడి నాగేంద్ర బాబు,పార సాయి నాయుడు,పిల్లి శివ, దగ్గుపాటి రమేష్, ఇంజమూరి జయంత్, ఉండేటి కిషోర్, నాగయ్య, తదితరులు పాల్గొన్నారు....




## వడ్డే ఓబన్న జయంతి వేడుకలను నిర్వహించిన వినాయకపురం వడ్డెర సంఘం

జనసముద్రం న్యూస్. అశ్వరావుపేట మండలం వినాయకపురం గ్రామం. వడ్డెర ఆత్మ గౌరవ భవన సముదాయ ట్రస్టు తెలంగాణ ఆధ్వర్యంలో స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలవేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన చేసిన సేవలను వ్యక్తలు కొనియాడారు. కార్యక్రమంలో. వడ్డెర సంఘం నాయకులు అశ్వరావుపేట నియోజకవర్గం అధ్యక్షులు తమ్మిశెట్టి శ్రీను. ఉపాధ్యాక్షులు శివరాత్రి శ్రీరామ్మూర్తి. ప్రెసిడెంట్. బండారి వెంకటేశ్వరరావు వైస్ ప్రెసిడెంట్ గండికోట సాయిబాబు. పెద్దలు. శివరాత్రి కొండయ్య. మక్కల్ల మంగయ్య చల్ల రాజశేఖర్ దేరంగుల దుర్గారావు గుంజే శేఖర్ గండికోట కొండ శివరాత్రి వెంకన్న బాబు వల్లెపు పుల్లారావు. వల్లెపు రాఘవులు. దేరంగుల వెంకటేశ్వరరావు. చిలక రాజు. శివాజీ సుధీర్. ఎం వెంకటేశ్వర్ రావు. సాంబశివరావు. రాము. యేసు రాజు పుల్లయ్య. చెన్నారావు. ఏడుకొండలు. తదితరులు పాల్గొన్నారు.

## టిపిసిసి ప్రెసిడెంట్ మహేష్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన బాలగోని వెంకటేష్ గౌడ్ (మాజీ టిపిసిసి అధికార ప్రతినిధి)

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జనవరి. 11) జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:–మాజీ టిపిసిసి అధికార ప్రతినిధి,తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్,ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాజీ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బాలగోని వెంకటేష్ గౌడ్ శనివారం రోజున గాంధీభవన్లో టిపిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి కాలువతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా బాలగోని వెంకటేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అన్ని విధాలుగా కృషిచేసిన చేస్తున్న మాజీ యూత్ కాంగ్రెస్ నాయకులను సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులను గుర్తించి టిపిసిసిలో అవకాశం కల్పించాలని అదేవిధంగా రాష్ట్రంలోని గీత కార్మికులను అన్ని రంగాలలో ఆదుకోవాలని గీత కార్మికులు ప్రమాదవశాత్తు వృత్తిరీత్యా కల్లు గీసే సమయాల్లో ప్రమాదాలకు గురి అవుతున్న వారిని వెంటనే ఆదుకునే విధంగా ప్రభుత్వం దృష్టికి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి తక్షణమే ఆర్థిక సహాయం అందేలా కృషి చేయాలన్నారు. పై విషయాలపై స్పందించిన టిపిసిసి ప్రెసిడెంట్ మహేష్ గౌడ్ మాట్లాడుతూ ఏవైతే బాలగోని వెంకటేష్ గౌడ్ మా దృష్టికి తీసుకొచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని మాట ఇస్తూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ ఫలాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నటువంటి ఆరు గ్యారెంటీల పథకాలను లబ్ధిదారులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాకేష్ టిపిసిసి సెక్రెటరీ,శ్రీకాంత్



యాదవ్ మీడియా కోఆర్డినేటర్,శ్రీనివాస్ రెడ్డి మాజీ యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ బిజెపి పట్టణ అధ్యక్షులు గా తూర్పాటి రాజు

( జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి //జనవరి 11) బిజెపి హుజురాబాద్ పట్టణ అధ్యక్షునిగా హుజురాబాద్ బుడగ జంగాల కాలనీకి చెందిన తూర్పాటి రాజు ఎన్నికవ్వడం జరిగింది... రాజు గతంలో ఏబీవీపీ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్బీజేపీ వివిధ సంస్థలో ఏబీవీపీ 2010 లో కార్యకర్తగా మొదలుకొని పట్టణ సహాయ కార్యదర్శిగా, టెక్నికల్ కన్వీనర్ గా ఆర్ఎస్ఎస్ లో ఎదులాపురం ఖండ శారీరక్ గా బీజేపీ ఎస్సి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా,బీజేపీ హుజురాబాద్ పట్టణ ప్రధాన కార్యదర్శిగా సుదీర్ఘంగా పని చేసి నిరంతరం సంస్థ అభివృద్ధి కోసం పాటుపడుతున్న రాజును శనివారం బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి హుజురాబాద్ పట్టణ అధ్యక్షులుగా నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, జిల్లా నాయకులకు పట్టణ నాయకులకు,ప్రజా ప్రతినిధులకు బిజెపి పట్టణ అధ్యక్ష ఎన్నికకు సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు



## నాగర్ కర్నూల్ జిల్లా బిజెపి కౌన్సిల్ సభ్యులుగా అందోజు శ్రీనివాస్ ఆచారి



వెల్దండ,జనవరి,12(జనసముద్రం న్యూస్)

భారతీయ జనతా పార్టీలో కార్యకర్తగా మొదలుకొని బూత్ కమిటీ అధ్యక్షునిగా,మండల ఉపాధ్యక్షుడిగా,మండల ప్రధాన కార్యదర్శిగా,సుదీర్ఘంగా పార్టీ కోసం పని చేస్తూ నిరంతరం పార్టీ అభివృద్ధి కోసం పాటుపడుతున్న అందోజు శ్రీనివాస చారిని, బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులుగా నియమించారు,ఈ సందర్భంగా అందోజు శ్రీనివాసచారి మాట్లాడుతూ నా పైన నమ్మకం ఉంచి బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులుగా నియమించిన మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి,బిజెపి తెలంగాణ రాష్ట్ర ఎన్నికల అధికారి లక్ష్మీనారాయణ,నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు ఏలేని సుధాకర్ రావు కి కృతజ్ఞతలు తెలుపుతూ నా బాధ్యత నేను సమర్థవంతంగా నిర్వహిస్తానని శ్రీనివాస చారి అన్నారు,



## నివాళులర్పించిన పలువురు నాయకులు


దామరచర్ల మండలం. జనవరి 11. (జనసముద్రం న్యూస్):

మండల కేంద్రంనికి చెందిన భైరం సైదులు ఆకస్మికంగా మృతి చెందడం జరిగినది,వారి స్వగృహానికి మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి చేరుకొని పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు,అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు, వారి వెంట తాజా మాజీ జెడ్పిటిసి లలిత హతిరాం నాయక్,బొప్పని నగేష్,భైరం నరసయ్య, తాళ్లపల్లి విజయ్ తదితరులు వున్నారు.




## వికలాంగుల హక్కు చట్టం 2016 ప్రకారం ఆర్ పి డబ్ల్యు డి కమిటీ వేయని జిల్లా సంక్షేమ అధికారిని సంధ్యారాణి


శేరిలింగంపల్లి జనవరి 11 జనసముద్రం వికలాంగుల హక్కు చట్టం 2016 ప్రకారం ఆర్ పి డబ్ల్యు డి వికలాంగుల కమిటీ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం లో నాలుగు సంవత్సరాల నుండి కమిటీ వేయడం లేదని టి డి ఎస్ ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మేకల అశోక్ కుమార్ ముదిరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ దివ్యాంగుల సమైక్య సంఘం ఆధ్వర్యంలో 2022లో మరియు 2024లో కమిటీ వేయాలని జిల్లా కలెక్టర్ కి సంక్షేమ అధికారిని మోతి పద్మావతి సంధ్యారాణి లకు అనేకసార్లు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ ఇంతవరకు కమిటీ వేయడం లేదని తెలిపారు. మిగతా జిల్లాలో వేస్తున్నప్పటికీ రంగారెడ్డి జిల్లాలో ఎందుకు వేయడం లేదో చెప్పాలన్నారు. కమిటీ వేయకుంటే త్వరలోనే మానవ హక్కుల సంఘాన్ని సంప్రదిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రామకృష్ణ జాయింట్ సెక్రెటరీ శ్రీనివాసులు రషీద్ కుమార్ సైదులు పాల్గొన్నారు.



## కోరిన కోరికలు తీర్చే ఈదమ్మ మాందాత ఈనెల 14 నుంచి బ్రహ్మోత్సవాలు



వెల్దండ,జనవరి,12(జనసముద్రం న్యూస్) కోరిన కోరికలు తీర్చే అమ్మగా ఈదమ్మా మాంధాత కొలవబడుతుంది వెల్దండ మండలంలోని చేర్యూకర్ గ్రామ ప్రధాన కూడలిలో వెలిసిన ఈదమ్మ మాంధాత అమ్మవారి ఉత్సవాలు ప్రతియేటా సంక్రాంతి పర్వదిన పండుగకు ప్రారంభమై వారం రోజులపాటు వైభవంగా జరుగుతాయి,ఈ ఉత్సవాలలో ప్రత్యేకించి 14న బండిశిడి,15న బోనాలు,16న బండ్లుమరియు సవరమ్మ బోనాలు జరుగుతాయి, ప్రత్యేకించి బండిశిడిలో భాగంగా ఎద్దులు లేని బండిని ఎంతో శోభయానంగా అలంకరించి బండికి మధ్యలో పొడగటి కర్రకు చివరన కడుపుతో ఉన్న గొర్రెను కట్టి ఈదమ్మా మాంధాత దేవాలయం చుట్టూ ప్రదక్షిణ చేసే యధావిధిగా గొర్రెను మందలో వదిలిపెట్టడంతో గ్రామానికి మంచి జరుగుతుందని ప్రజల నమ్మకం,విశ్వాసం ముఖ్యంగా కోరిన కోరికలు తీర్చే అమ్మగా ఈదమ్మ మాంధాతను కొలుస్తున్నారు, అదేవిధంగా ఉత్సవాలతోపాటు ఈనెల 14 నుంచి 16 వరకు శ్రీ రేణుక ఎల్లమ్మ బయలు నాటకాలు జరుగుతావని నిర్వాహకులు తెలిపారు



## ఎం ఈ ఎఫ్ మాదిగ ఉద్యోగుల జిల్లా నాయకుడు గోపాల దాసు వెంకటేశ్వర్లు ఏపూరి సోమన్న కు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించినారు

జనసముద్రం న్యూస్ జనవరి 12 హుజూర్నగర్ నియోజకవర్గ ఆర్సి అలవాల రవి



సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ ఎం ఈ ఎఫ్ మాదిగ ఉద్యోగుల జిల్లా నాయకుడు గోపాల దాసు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఫిబ్రవరి 7 తారీఖున హైదరాబాద్లో జరిగే లక్ష డప్పులు కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి మాదిగలు హుజూర్ నగర్ పట్టణంలోని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును రాష్ట్రంలో అమలు చేయాలని డిమాండ్ తో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు దూరేపల్లి వెంకటేశ్వర్లు మాదిగ చిరంజీవి దర్శన్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ప్రజలకు ప్రభుత్వానికి వారధి జర్నలిజం.-ఏసీపీ శ్రీనివాస్ జి.

**పత్రిక ప్రతినిధులు ప్రభుత్వానికి ప్రజలకు వారధి గా పనిచేయాలి**

**-తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్**

**ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రతిభ కృషి అభినందనీయం.**

**-బీసీ ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్.**




(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి// జనవరి 11 హుజురాబాద్) ప్రజా ప్రతిభ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్.జి,తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ ఆవిష్కరించారు. హుజురాబాద్ పోలీస్ స్టేషన్ లో ప్రజా ప్రతిభ న్యూస్ హుజురాబాద్ నియోజకవర్గ ఆర్సి ఇంచార్జ్ ఇప్పకాయల సాగర్ ఆధ్వర్యంలో ప్రజా ప్రతిభ క్యాలెండర్ ఆవిష్కరిం చడం జరిగినది.ఈసందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ప్రజా ప్రతిభ పేపర్ కృషిని అభినందించారు. హుజురాబాద్ ప్రాంతానికి సంబంధించిన వార్తలను నిత్యం ప్రచురిస్తున్న ఆర్సి ఇంచార్జ్ ఇపకాయల సాగర్ ను అభినందించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ పత్రికా ప్రతినిధులు ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేయాలని అదేవిధంగా రక్షక భటులు సమాజంలోని అన్ని వర్గాల ప్రజల పట్ల ఒకే విధమైన నియమ నిబంధనలను పాటిస్తూ ప్రజలు శాంతియుతంగా జీవించేటట్లు తమ విధులు నిర్వర్తించి అందరి మన్నలను పొందాలని కోరినారు బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ప్రతిభ దినపత్రిక నిత్యము ప్రజలకు అందుబాటులో ఉండి పనిచేయడాన్ని,నిష్పక్షపాతంగా ముందుకు పోతున్న ప్రజా ప్రతిభ దినపత్రికను అభి నందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కరీంనగర్ బీసీ అధ్యక్షులు చిలకమరి శ్రీనివాస్, మాజీ పూలే కమిటీ సంధ్యాల వెంకన్న,ప్రజా జనహితం దిన పత్రిక టీం జూపక శివమణి, రావుల రాజేష్,తడూరి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# వడ్డే ఓబన్న జయంతోత్సవం కేక్ కటింగ్ పండ్ల పంపిణీ.వల్లేపు యాదగిరి.

## యుద్ధ వీరుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలు.



జనసముద్రం న్యూస్ హుస్నాబాద్ జనవరి11:ఎల్కతుర్తి మండలం వడ్డెర కులసంఘం మండల అధ్యక్షులు.వల్లేపు యాదగిరి. ఆధ్వర్యంలో వడ్డే ఓబన్న జయంతోత్సవం కేక్ కటింగ్ పండ్ల పంపిణీ....వడ్డెర సంఘం మండల అధ్యక్షులు మాట్లాడుతూ వడ్డే ఓబన్న రేనాటి స్వతంత్ర సమర యుద్ధ వీరుడు. 19వ శతాబ్దం. 19 45ు 1947 నాటి బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా వడ్డెర జాతి ముద్దుబిడ్డ వడ్డే ఓబన్న సమరకాలి పోరాటం భారతదేశంలో ప్రత్యేక వెలిగిన యుద్ధ వీరుడు వడ్డే ఓబన్న జయంతిని మన ఎల్కతుర్తి మండలంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజా సంఘాలు కుల సంఘాలు దళిత సంఘాలు సమిష్టిగా బహుజన రాజ్యాధికారం కోసం హుస్నాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు రాష్ట్ర రావణా శాఖ బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారి నాయకత్వంలో మండల అభివృద్ధిలో ప్రత్యేకత కలిగి ప్రజల సంక్షేమములో రాజకీయాల కు అతీతంగా అభివృద్ధి ప్రదాత పొన్నం ప్రభాకర్ యకత్వంలోపాల్గొని వడ్డే ఓబన్న స్ఫూర్తిగా తీసుకొని ఇట్టి కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన మీ అందరికీ వడ్డెర కుల సంఘం ఎలుకతుర్తి మండలం తరపున ప్రత్యేక జై భీములు తెలుపుతున్నాను.జయంతోత్సవంలో పాల్గొనగలరు.ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు బొంకూర్ రాజు కాంగ్రెస్ పార్టీ ఎలుకతుర్తి టౌన్ అధ్యక్షులు శీలం అనిల్ కుమార్ బిజెపి మండల నాయకులు మూషిక వెంకటేష్ యాదవ్ పండుగ వెంకన్న భవన నిర్మాణ సంక్షేమ మండలి మండల అధ్యక్షులు రేణిగుంట్ల సాంబయ్య బుద్ధిష్ట సొసైటీ రాష్ట్ర నాయకులు కామెర లక్ష్మణ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు సాతూరి వెంకన్న వికలాంగుల సంక్షేమ మండలి మండల కన్వీనర్ అంబాల సంతోష్ ఎన్ ఎస్ యు ఐ మండల నాయకులు గోడిశాల ప్రదీప్ గౌడ్ బొల్లె పోగు ప్రణయమ రియు వడ్డెర సంఘం నాయకులు గండికోట జంపయ్య రాజయ్య కంది కొమ్మరాజుల వెంకటేషము హుస్నాబాద్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శనిగరపు సాహూ సాయి పవన్ తదితరులు పాల్గొన్నారు..

## నేడు మధిర కు మాదిగ డప్పు కళాకారుల రథయాత్ర రాక : రాజా మాదిగ



జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర జనవరి 11, ఫిబ్రవరి 7 న హైదరాబాద్ లో వెయ్యి గొంతులు లక్ష డప్పులు మహాప్రదర్శనను విజయవంతము చేయటంలో భాగంగా రేపు మధిర మండల లో వివిధ గ్రామాలకు మరియు మధిర పట్టణమునకు మాదిగ డప్పు కళాకారుల రథయాత్ర వస్తుంది కనుక మధిర మండల యం ఆర్ పి ఎస్ ఎం ఎస్ పి అనుబంధ సంఘాల నాయకులు మాదిగ కార్యకర్తలు అభిమానులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవల సిందిగా కోరుచున్నాము సామాజిక ఉద్యమ నమస్కారాల తోమేకల రాజా మాదిగ యం ఆర్ పి ఎస్,మధిర మండల అధ్యక్షులు

## చొప్పదండి పట్టణ బీజేపి అధ్యక్షుడుగా చిల్ల శ్రవణ్ కుమార్



కరీంనగర్(జనసముద్రం న్యూస్):కరీంనగర్ జిల్లా బీజేపి పార్టీ కార్యాలయంలో కరీంనగర్ జిల్లా మండల అధ్యక్షుల ఎంపిక ప్రక్రియ కస్యం వేంకటేశ్వర రావు ఎన్నికల ఇన్చార్జి ఆద్వర్యంలో ఎంపిక నిర్వచించడం జరిగింది. ఇందులో భాగంగా చొప్పదండి పట్టణ అధ్యక్షుడుగా చిల్ల శ్రవణ్ కుమార్ ను ఎంపిక చేసి పట్టణ అధ్యక్షుని బాధ్యతలు ఇవ్వడం జరిగింది, తన నియామకానికి సహకరించిన కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రివర్యులు కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ గారికి, బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణా రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పుల్లెల పవన్, నాగేశ్వర్ రెడ్డి,బాస సత్యనారాయణ, కొమల ఆంజనేయులు, ఓదేల్ , జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్, మాడ వెంకట్ రెడ్డి, లక్ష్మీ నారాయణ,జిల్లా ఉపాధ్యక్షులు సాయిని మల్లేశం, గుర్రాల వెంకట్ రెడ్డి, రంగు భాస్కర్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు అన్నాడి రాజిరెడ్డి, సొల్లు అజయవర్మ , ఎలేటి చంద్రారెడ్డి, గుంటుక శంకర్, బోడ భాస్కర్ రెడ్డి, మచ్చ బాలరాజు, విలసాగరం రామచంద్రం, అరికాంతపు అనిల్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలియజేసారు.



## బిఆర్ఎస్ జిల్లా కార్యాలయంపై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల దాడిని ఖండిస్తున్నాం

### -సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్

యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి.11,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తల దాడిని సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటి తీవ్రంగా ఖండిస్తుందని పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ తెలియజేశారు.శనివారం రోజున భువనగిరి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేయడాన్ని సిపిఎం జిల్లా కమిటీ ఖండిస్తూ ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ రాజకీయాల్లో విమర్శ ప్రతి విమర్శ సహజమని ఆయా సందర్భాలలో పాలకులు చేస్తున్న పనులపైన విమర్శలు చేస్తుంటారని.ఆ సందర్భంలో ఏమన్నా తప్పు పదాలు మాట్లాడితే తప్పును ఎత్తి చూపేలా ఉండాలి కానీ దాడులు చేసి గాయపరిచేలా ఉండకూడదని సూచించారు.రాజ్యాంగంలోని హక్కులను అందరు గౌరవించాలని భౌతిక దాడులకు పూనుకోవడం సమంజసం కాదని,అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం సహనం,సమన్వయం కోల్పోతే ప్రజలకు దూరం అవుతుందని తెలియజేశారు.మరోసారి ఇలాంటి ఘటనలు జరగకుండా ఈరోజు జరిగిన ఈ ఘటన విషయములో పోలీసులు నిస్పక్ష పాతంగా వ్యవహరించాలని జహంగీర్ కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ,బట్టుపల్లి అనురాధ,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు,కల్లూరి మల్లేశం,దాసరి పాండు ఉన్నారు.

## ఓర్వలేక దుష్ప్రచారం చేస్తున్నారు: కురవి మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆవేర మోహన్ రావు



జన సముద్రం న్యూస్ (డోర్నకల్ డివిజన్) కాంగ్రెస్ పార్టీ అధిష్టానం వద్ద ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ మంచి పేరును చూసి కొంతమంది ఓర్వలేక కావాలని తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆవేర మోహన్ రావు ఆరోపించారు.ఆవేర మోహన్ రావు మాట్లాడుతూ కావాలని వక్ర బుద్ధితో,దుష్ప్రచారం చేస్తున్నారు,డాక్టర్ రాంచందర్ నాయక్ పై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారు..కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మంచోడు కానీ అధికారంలో వచ్చాక భూ దందాలకు అలవాటు పడ్డాడని తప్పుడు ప్రచారం చేస్తున్నారు.ఎమ్మెల్యేగా డాక్టర్ రాంచందర్ నాయక్ గెలిచిన తర్వాత నుండి కొంతమంది పనిగట్టుకొని మరి దుష్ప్రచారం చేస్తున్నారు.గత 20 సంవత్సరాల నుండి డాక్టర్ రాంచందర్ నాయక్ గారు రాజకీయాల్లో ఉన్నా.ఆయన ఎలాంటి వ్యక్తిత్వం ఎలాంటి మనిషి అనేది డోర్నకల్ నియోజకవర్గ ప్రజలందరికీ బాగా తెలుసు.రాజకీయంగా దెబ్బ తీసే విధంగా,చెడ్డ పేరు వచ్చే లాగా కుట్ర చేస్తున్నారు.భూదందాలకు పాల్పడుతున్నానని సోషల్ మీడియాలో కావాలని దుష్ప్రచారం చేశారు.రెవెన్యూ అధికారులను సంప్రదించకుండా.పూర్తి స్థాయిలో విచారణ జరిపకుండా డాక్టర్ రాంచందర్ నాయక్ గారిపై తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చట్ట ప్రకారంగా చర్యలు తీసుకుంటామని ఆవేర మోహన్ రావు తెలిపారు.డాక్టర్ రాంచందర్ నాయక్ గారికి పదవులు ముఖ్యం కాదు.తప్పు చెయ్యరు.తల వంచడు.నియోజకవర్గ అభివృద్ధే తనకు ముఖ్యం.ప్రజల కోసమే పని చేసే గొప్ప వ్యక్తి,గెలుపు,ఓటములు రెండూ చూసిన వ్యక్తి.కుట్రలు అన్ని చట్టపరంగా ఎదుర్కుంటా,నీతి నిజాయితీగా పోరాడే వ్యక్తి డాక్టర్ రాంచందర్ నాయక్ పై తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రచారం చేస్తున్న వారిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తాన"ని ఆవేర మోహన్ రావు అన్నారు.



## కబడ్డీ పోటీలను ప్రారంభించిన బండారి వెంకన్న,చిలువేరు సమ్మయ్య గౌడ్

మహబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జనవరి 11



మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంబేరువాడ గ్రామంలో శనివారం ఏకలవ్య యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి వరంగల్, ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు ముఖ్య అతిథులుగా పిఎసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న, కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ లు హాజరై కబడ్డీ పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా పిఎ సి ఎస్ చైర్మన్ బండారి వెంకన్న మాట్లాడుతూ క్రీడలు యువతకు మానసిక ఉల్లాసం తో పాటు ఆరోగ్యంగా ఉండడానికి దోహదపడతాయని, యువత చెడు మార్గం వైపు వెళ్లకుండా మంచి మార్గం వైపు నడవడానికి క్రీడలు ఎంతగానో దోహద పడతాయని అన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ యువతలో ఉన్న క్రీడా విజ్ఞానాన్ని తెలుసుకొని వారిలో ఉండే క్రీడా ప్రతిభను వెలికి తీయడానికి,యువతకు క్రీడా స్ఫూర్తిని అందచేయడం కొరకు, వారిలో మానసిక ఉల్లాసంతోపాటు శారీరక దృఢత్వాన్ని పెంపొందించుటకు ఉపయోగపడే విధంగా ఉమ్మడి వరంగల్ ఖమ్మం జిల్లా స్థాయి కబడ్డీ షటిల్ డాన్స్ పోటీలు నిర్వహించడం గర్వించదగ్గ విషయమని ఏకలవ్య యూత్ సభ్యులను అభినందించారు.ఈ సందర్భంగా వారికి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బేరువాడ కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు జూకంటి బాల కొమరయ్య,ఎర్రం శెట్టి అశోక్,ముదిగిరి చిన్న సాంబయ్య, రామకృష్ణ పబ్బతి ప్రశాంత్ గౌడ్,కొండేటి కళాధర్,ఏకలవ్య యూత్ సభ్యులు పాల్గొన్నారు.




## మడేలయ్య ఆలయానికి విరాళం అందించిన మట్ట వెంకటయ్య గౌడ్

వెల్దండ,జనవరి,12(జనసముద్రం న్యూస్)

రజకుల అరాధ్య దైవం శ్రీ మడేలయ స్వామి నూతన ఆలయ నిర్మాణానికి మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ శనివారం ఆలయ కమిటీ నిర్వాహకులకు రెండు లక్షల రూపాయలు విరాళం అందించాడు,అనంతరం శ్రీ మండేలయ స్వామి ఆలయ కమిటీ నిర్వాహకులు మట్ట వెంకటయ్య గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుపతి రెడ్డి పుల్లయ్య, హమీద్, రజకుల సంఘం అధ్యక్షుడు రెవల్లి రవి , యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మట్ట భరత్ గౌడ్, కమిటీ సభ్యులు ఉన్నారు.





## బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై యువజన కాంగ్రెస్ ఎన్ఎస్యుఐ శ్రేణులు దాడి

యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి.11,భువనగిరి నియోజకవర్గం ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి,మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి సీఎం రేవంత్ రెడ్డిని పదేపదే రండ అని సంబోధించారు.దీంతో ఈ విషయం తెలుసుకున్న ఎన్ ఎస్ యు ఐ కార్యకర్తలు,యువజన కాంగ్రెస్ కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుండి జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి,భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి వెళ్లిపోయాక పార్టీ కార్యాలయం పై దాడి చేశారు.ఈ దాడిలో ఫర్నిచర్,కుర్చీలను పూర్తిగా ధ్వంసం చేశారు.



## నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు

దామరచర్ల మండలం.జనవరి 11.(జనసముద్రం న్యూస్):మండల పరిధిలోని నర్సాపురం గ్రామానికి చెందిన భూక్య బిక్షా నాయక్(వయస్సు 76 సంవత్సరాలు)గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ స్వర్గస్తులయ్యారు,వారి నివాసనికి మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు నల్లమోతు భాస్కర్ రావు చేరుకొని వారి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు,అనంతరం వారి మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు,వారి వెంట డిసిఎంఎస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి,తాజా మాజీ జెడ్పిటిసి ఆంగోతు లలితా హాతిరాం నాయక్,మాజీ వైస్ ఎంపిపి కటికం సైదులు రెడ్డి,పున్నా నాయక్,సేవా నాయక్,కుందూరు శ్యామ్ సుందర్ రెడ్డి,హనీమి రెడ్డి,భూక్య మస్తాన్ నాయక్,సపావత్ పాపా నాయక్,భూక్య విజయ్,భూక్య మేష్య నాయక్ తదితరులు ఉన్నారు.



## రాఘవేంద్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించిన జన్నారం మండలం తాజా మాజీ జెడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్

ఖానాపూర్ నియోజకవర్గం జన సముద్రం న్యూస్ జనవరి 11

ఖానాపూర్ నియోజకవర్గంలోని జన్నారం మండలం పొనకల్ పట్టణ ,పోలీస్ స్టేషన్ వెనకాల సుందరయ్య నగర్ కాలనీలో హనుమాన్ టెంపుల్ ఆవరణలో రాఘవేంద్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జన్నారం మండల తాజా మాజీ జడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుడికి ఎలాంటి అవసరం ఉన్న ,ట్రస్టు ద్వారా అన్ని విధాల సహాయపడతానని కాలనీవాసులకు ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే వాటిపై తగిన పరిష్కారం అయ్యేలా ఏర్పాటు చేస్తానని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జన్నారం బిజెపి మండల అధ్యక్షులు మధుసూదన్ రావు ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోతు విజయ శంకర్, పొనకల్ మాజీ సర్పంచ్ రాగుల శంకర్ మాజీ ఉపసర్పంచ్ తలసాని శ్రీనివాస్ గౌడ్ టిఆర్ఎస్ బిజెపి మండల కార్యకర్తలు కాలనీ మహిళలు పట్టణ ప్రజలు పాల్గొన్నారు



## బెస్ట్ పర్యావరణ ప్రేమికుడి నేషనల్ అవార్డు అందుకున్న దైద హర్షిత్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జనవరి 11 మానుకోట జిల్లా కేంద్రంలోని ఇందిరా నగర్ కాలనికి చెందిన దైద హర్షిత్ ముఖ్య అతిధిలు. హైకోర్టు.జడ్జి.జబ్బార్ దస్తి శేషు చేతుల మీదుగా బెస్ట్ పర్యావరణ ప్రేమికుడిగా నేషనల్ అవార్డు అందుకున్నాడు.హర్షిత్ తన తండ్రి హరిత మిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్నను ఆదర్శంగా తీసుకొని చిన్న వయసు నుంచే పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తూన్నాడు.వారి ఇంటికి వచ్చిన వారికి మొక్కల పంపిణి చేసే వాడు. తాను 3వ తరగతి చదివే నాటికి 10 వేల మొక్కలు పంపిణి చేస్తూ తన పుట్టిన రోజు సందర్భంగా నాటిన మొక్కలను నీరు పోస్తూ వాటిని సంరక్షిస్తున్నాడు. హర్షిత్ కు 2020లో చైల్డ్ లైన్ జిల్లా అవార్డుతో సత్కరించారు.పర్యావరణ పరిరక్షణ కోసం పాటు పడుతూనే తననైపుణ్యంతో స్టడి లైట్లు.పడవలు.టువిల్లర్స్. జెసిబి లు తయారు చేస్తూ ఉపాధ్యాయులతో పాటు చుట్టి ప్రక్కల వారి అభినందనలు పొందుతున్నాడు. తాను చేస్తున్న సేవలను గుర్తించి నేను సైతం స్వచ్ఛంధ సేవా సంస్థ వారు ప్రీమియర్ నేషనల్ అవార్డు ఇచ్చారని తెలిపారు. ఈ అవార్డు శనివారం రోజు తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటోరియం హైద్రాబాద్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఈ అవార్డు అందుకున్నానాని తెలిపారు. ఈ సందర్బంగా హర్షిత్ మాట్లాడుతూ నేను మా నాన్న గారిని అదర్శంగా తీసుకుని నా చిన్నతనం నుంచే పర్యావరణ పరిరక్షణ కోసం. మా కోసం రాబోయే భావితరాల కోసం నావంతుగా నిరంతరం నా భాధ్యతగా కృషి చేస్తానని అన్నారు. ఈ అవార్డు వచ్చిన సందర్బంగా హర్షిత్ ను చాలా మంది పెద్దలు హర్షిత్ ను అభినందించారు.



## స్కూల్ సెలవుల సమయంలో పిల్లలపై ఓ కన్నేసి ఉంచండి.

## ప్రమాదలను నిరరించండి.

## ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపీఎస్

మహబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జనవరి 11 మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో పాఠశాలలకు సెలవులు రావడంతో పిల్లల పట్ల తల్లిదండ్రులు చాలా జాగ్రత్తగా ఉండాలి. ఎంత పనిలో ఉన్నా సరే పిల్లలపై ఓ కన్నేసి ఉంచాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపీఎస్ సూచించారు.పిల్లల పట్ల అప్రమత్తంగా లేకుంటే ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని అయన అన్నారు.పిల్లలను బావుల్లో, చెరువుల్లో ఈత కొట్టేందుకు పంపించొద్దని , ఈత నేర్పించాల్సిన అవసరమైతే తామే స్వయంగా వారికి తోడుగా వెళ్లలని అన్నారు.మైనర్ లను బైక్ నడపమని చెప్పొద్దు. పిల్లలకు బైక్ తాళాలు కనిపించకుండా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి.మొబైల్ ఫోన్లు, ట్యాబ్‌లు వారికి ఇవ్వొద్దు. ఇవ్వాల్సిన అవసరం అయితే మీ కనుచూపు మేరలోనే ఉండే విధంగా ఏర్పాటు చేయాలి. ప్రత్యేక గదిలో ఒంటరిగా ఉండడం వల్ల అనర్థాలకు దారి తీస్తుంది.స్నేహితులతో కలిసి దూరప్రాంతాలకు పంపకండి.ఇంట్లో పెద్దలతో పిల్లలు ఎక్కువ సమయం గడిపేలా చూడాలి.వీలైనంత వరకు పిల్లలను ఇంట్లోనే ఉంచుకుని మన సంస్కృతి, సంప్రదాయాలను నేర్పించాలి.కాలిగా ఉంచకుండా పిల్లలకు ఆసక్తి గల ఆంశాలపై (డ్యాన్సు, సంగీతం) అవసరమైన శిక్షణ ఇప్పించాలితల్లిదండ్రులు తమ పిల్లలని రేపటి పౌరులుగా తీర్చిదిద్దాలి మహబూబాబాద్ జిల్లా పోలీస్

## ప్రజాస్వామ్యంలో పార్టీ కార్యాలయలపై దాడి హేయమైన చర్య

## -బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పకీర్ రాజేందర్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి.11,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:



జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:-ప్రజాస్వామ్యంలో పార్టీ కార్యాలయలపై దాడి చేయడం అమానుషమని బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు ఫకీర్ రాజేందర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు.వందేళ్ల చరిత్ర కలిగిన ఒక జాతీయ పార్టీ విద్యార్థి విభాగం ఎన్ ఎస్ యు ఐ చేయాల్సిన పని ఇదేనా,మొన్న బీజేపీ కార్యాలయంపై,నేడు భువనగిరి లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై దాడి నిజంగా సిగ్గుచేటని,ప్రతిపక్ష పార్టీల ఆఫీస్ లు పలగ్గొట్టుడు,ప్రతిపక్ష పార్టీల కార్యకర్తల పైన కర్రలతో దాడి చేసుడు,ఇదేనా విద్యార్థి నాయకులకు కాంగ్రెస్ పార్టీ నేర్పించే పాఠాలు ఇదేనా మీ సంస్కారం? ఇదేనా జాతీయ పార్టీగా మీ పెద్దరికం,రాజ్యాంగం పరిరక్షించే సిపాయి నేనే అని చెప్పుకొని దేశమంతా ఊరేగుతున్న రాహుల్ గాంధీ ఈ రోజు మీ విద్యార్థి నాయకులు చేసిన ఈ చిల్లర పనికి సమాధానం చెప్పాల.ఈ ఘటన పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్షమాపణ లు చెప్పాలని,రాష్టం లో శాంతి భద్రతలు లేవని కనీసం ప్రజా సమస్యలు గాలికి వదిలి ప్రశించే ప్రతిపక్ష పార్టీల కార్యాలయలపై దాడులకి దిగుతూ రాక్షసానందం పొందుతున్నారని రాబోయే రోజుల్లో ప్రజలు తప్పక కాంగ్రెస్ కి బుద్ధి చెప్తారని అన్నారు.

## కాళోజి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

## స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో సంక్రాంతి సంబరాలు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జనవరి 11

మహబూబాబాద్ పట్టణ పరిధిలో ఎన్టీఆర్ స్టేడియం లోసంక్రాంతి పండుగ సందర్భంగా కాళోజి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాల కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమాల్లో భాగంగా 13 వ తారీకు భోగి పండుగ సందర్భంగా ఉదయం భోగి మంటల కార్యక్రమం జరుగును. తర్వాత వాకర్స్ మిత్రుల మధ్య సమన్వయం కోసం, ఐకమత్యం కోసం చిన్ననాటి ఆటలు నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది. అందులో భాగంగా మొదటగా 40,50, 60 సంవత్సరాల వయసుగల వ్యక్తులకు వాకింగ్ పోటీలు బ్యాచుల వారీగా నిర్వహించబడును. తర్వాత చిన్ననాడు ఆడుకున్నటువంటి ఆటలైన గోటి బిళ్ళ (చిర్రగోని), గోలీలాట (గుండము) మరియు ఒంగుడు, దునుకుడు టైర్ ఆట, ఈ విధంగా చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూనే ప్రస్తుత తరానికి నాటి జ్ఞాపకాలను గుర్తుచేసే విధంగా ఉండాలని కాళోజి వాకర్స్ అసోసియేషన్ వినూత్న కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి 13. 01. 2025 సోమవారం రోజున ఉదయం 5 గంటల నుండి 8 గంటల వరకు ఎన్టీఆర్ స్టేడియంలో పై కార్యక్రమాలు చేయుటకు ఏర్పాటు చేయడమైనది. కావున ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, కాళోజి వాకర్ అసోసియేషన్ కమిటీ మెంబర్స్ మరియు సభ్య ప్రతినిధులు, సీనియర్ సిటిజన్స్, పట్టణ ప్రముఖులు అందరూ కూడా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరడమైనది మహబూబాబాద్ కాళోజీ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నామ్ రెడ్డి వెంకట్ రెడ్డి ,కార్యదర్శి పట్టాబి లక్ష్మయ్య, కోశాధికారి సోమ విష్ణువర్ధన్ తెలియజేశారు.

# జైపూర్ సింగరేణి పవర్ ప్లాంట్ భూ నిర్వాసితులకు పర్మినెంట్ ఉద్యోగాలు కల్పించాలి

## హెచ్ ఎం ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ అహ్మద్



జనసముద్రం న్యూస్ జైపూర్ జనవరి 11: జైపూర్ మండలంలోని పెగడపల్లి లో సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ భూనిర్వాసిత గ్రామసభ హెచ్ఎంఎస్ యూనియన్ మండల అధ్యక్షుడు రిక్కుల సంతోష్ రెడ్డి అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ రియాజ్ అహ్మద్ విచ్చేసారు.ఈ సందర్భంగా రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం దత్తత గ్రామమని ప్రకటించిన పెగడపల్లి గ్రామం ఎస్టిపిపి ప్లాంట్ కాలుష్యంతో దుమ్ము తో నిండిపోయిందనీ, 2009లో భూసేకరణ సమయంలో ఇచ్చిన హామీలను సింగరేణి యాజమాన్యం తుంగలో తొక్కిందనీ,పవర్ ప్లాంట్ విస్తరణ కోసం 2018లో మరొకసారి భూమి సేకరణ జరిగిందనీ,ప్లాంటు లోపలి ఆవరణలో ప్రజాభిప్రాయ సేకరణ చేయడం ఏంటని ప్రశ్నించారు.భూ నిర్వాసితులకు ఉద్యోగాలు పర్మనెంట్ చేయాలని,భూ నిర్వాసితులకు, ఎస్టిపిపి ప్రభావిత గ్రామాల్లోని నిరుద్యోగులకు మాత్రమే ఉద్యోగాల్లో అవకాశాలు కల్పించాలని,ఉన్నత చదువులు చదివిన భూ నిర్వాసిత గ్రామాల వారికి,భూములు కోల్పోయిన వాళ్లకు ఉన్నత ఉద్యోగాల్లో అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఇతర రాష్ట్రాల నుండి ఉద్యోగుల్ని తెచ్చుకోవడం భూ నిర్వాసిత గ్రామాల్లోని నిరుద్యోగుల నోట్లో మన్ను కొట్టడమే అవుతుందని అన్నారు.భూ నిర్వాసిత కాంట్రాక్టు కార్మికులకు అలవెన్సెస్ 5000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కంపెనీ ఆసుపత్రి నిర్మించాలని,పక్కనే ఉన్నటువంటి పెగడపల్లి గ్రామానికి, నిర్వాసిత గ్రామాలకు సిఎస్ఆర్ నిధులు కేటాయించాలి. ఇక్కడ సిఎస్ఆర్ నిధులు కేటాయించకుండా ఇతర ప్రాంతాలకు ఎలా తరలిస్తున్నారు అని ప్రశ్నించారు. జనవరి 18న హెచ్ఎంఎస్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగే నిరసన సమ్మె కార్యక్రమానికి మీ అందరి మద్దతు ఉండాలని పెగడపల్లి ,ఇతర భూ నిర్వాసిత గ్రామాల ప్రజలను,నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ శ్రీరాంపూర్ వైస్ ప్రెసిడెంట్ తిప్పారపు సారయ్యఎస్టిపిపి నాయకులు జనరల్ సెక్రెటరీ విక్రమ్, ఉపాధ్యక్షులు సాయికృష్ణ రెడ్డి, చిప్పకుర్తి సంపత్,ఆర్గనైజింగ్ సెక్రెటరీ నవీన్, రాజు ,సత్యనారాయణ చారి, ప్రచార కార్యదర్శి రిక్కుల నర్సింహారెడ్డి,అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు, యువత,మహిళలు పాల్గొన్నారు.



## ఉర్సు ఉత్సవాలకు కాంగ్రెస్ పార్టీ హుజూర్నగర్ పట్టణ అధ్యక్షులు మల్లికార్జున్ గారికి ఆహ్వానం అందిస్తున్న ఉర్సు కమిటీ పెద్దలు లినియోజకవర్గ ముస్లిం మైనార్టీ నాయకులు .

జనసముద్రం న్యూస్ జనవరి 12 హుజూర్ నగర్ నియోజకవర్గ ఆర్సి అలవాల రవికుమార్ పాలకీడు మండల పరిధిలోని జన్పహాడ్ దర్గాలో ఈ నెల 22,23,24,25 వ తేదీలలో జరిగే ఉర్సు ఉత్సవాలకు రావాల్సిందిగా కాంగ్రెస్ పార్టీ హుజూర్నగర్ పట్టణ అధ్యక్షులు మల్లికార్జున రావు గారికి ఆహ్వానం అందిస్తున్న ఉర్సు ఉత్సవ కమిటీ సభ్యులు ముస్లిం మైనార్టీ నాయకులు.ఈ సందర్భంగా మల్లికార్జున్ రావు గారు మాట్లాడుతూ శాంతియుత వాతావరణంలో భక్తి శ్రద్ధలతో ఉర్సు ఉత్సవాలు జరుపుకోవాలనిఈ కార్యక్రమంలో ఉర్సు ఉత్సవ కమిటీ షేక్ జానీ బాబా హుజూర్నగర్ నియోజకవర్గ ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ సైదా షేక్ ముస్తఫా షేక్ అన్నిఫ్ తదితరులు పాల్గొన్నారు.



## గుంజవెంకటరమణ గారికి శ్రద్ధాంజలి ఘటిస్తున్న ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్

జనసముద్రం న్యూస్ జనవరి 12 హుజూర్నగర్ నియోజకవర్గ ఆర్సి అలవాల రవి

హుజూర్నగర్ పట్టణంలోని ఎస్డబ్ల్యుసి గోదాం హమాలీ యూనియన్ ఉపాధ్యక్షులు గుంజా వెంకన్న ,తల్లి గారైన స్వర్గీయ గుంజ వెంకటరమణ గారికి ఘనంగా నివాళులర్పించిన, ఐఎన్టియుసి, కాంగ్రెస్ నాయకులు పట్టణ శ్రామిక నగర్ లో, గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న గుంజ వెంకటరమణ గారి మృతి పట్ల, చింతిస్తూ వారి యొక్క పార్థివ దేహం పై పూలమాలలు వేసి రాష్ట్ర ఐఎన్టియుసి ప్రధాన కార్యదర్శి యూనియన్ గౌరవ అధ్యక్షులు ఎరగాని నాగన్న గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జునరావు, చింతకాయల రాము, చిట్యాల అమర్నాథరెడ్డి, ఎడ్ల విజయ్, మేళ్లచెరువు మొక్కంటి, కందుల వెంకన్న, గుంజే వెంకన్న తదితరులు శ్రద్ధాంజలి ఘటించినవారు



## మహర్షి స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయం : సిఐ వెంకటేశ్వర్లు.

జన సముద్రం న్యూస్, పినపాక,జనవరి11.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం, అమరవరం పంచాయతీలోని తిర్లాపురం గ్రామంలో 36 ఆదివాసి కుటుంబాలకు మహర్షి స్వచ్ఛంద సేవాసంస్థ, బి టి పి ఎస్. ఉద్యోగి ఎండి . సంసిద్దిన్ ,ముస్లిం ఉద్యోగస్తుల సహాయ సహకారంతో చలి దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఈ బయ్యారం. సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై రాజకుమార్ చేతుల మీదుగా అందజేసి, పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టడం జరిగినది. ఈ కార్యక్రమంలో మహర్షి స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు తొలెం శ్రీనివాసరావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## సంక్రాంతి ముగ్గుల పోటీల్లో గెలిచినకు విజేతలకు బహుమతి ప్రధానం

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి -భువనగిరి పట్టణంలోని శ్రీ గాయత్రి బాలికల జూనియర్ కళాశాలలో శనివారం సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ముగ్గుల పోటీల కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థినీలు ముగ్గురు వేయడంతో పాటు భోగి మంటలు వేసి ఆటలాడుతూ పాటలు పాడారు అనంతరం ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎస్ బి మల్లేశం అధ్యాపకులు మచ్చ నవీన్, రమేష్ ,స్టీఫెన్, ప్రవీణ్, విజేత తదితరులు పాల్గొన్నారు .



## బి ఆర్ ఎస్ నాయకులు పగటి కలల మాటలు మానుకోవాలి : గొడిశాల రామనాథం.

జన సముద్రం న్యూస్, పినపాక, జనవరి 11.

బిఆర్ఎస్ పార్టీ మోసపూరితమైన పాలనను ముగించి నేటికి సంవత్సరం గడిచినా కూడా ఆ పార్టీ నాయకులు అదే భ్రమలో మాట్లాడుతున్నారని, పంచాయతీ ఎన్నికల్లో గెలుపు వారిదే అని పగటి కలలు కంటున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొడిశాల రామనాథం అన్నారు. రానున్న కాలంలో జరగబోయే స్థానిక ఎన్నికల్లో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు నాయకత్వంలో అన్ని పంచాయతీలను మండల వ్యాప్తంగా గెలిపించి తీరుతామని బయ్యారం క్రాస్ రోడ్ నందు గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అన్నారు. ఈ మేరకు ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు పగటి కలలు కనడం మానేయాలని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష హోదాలో ఉండి పది సంవత్సరాలు గడిచిన తర్వాత ప్రజాభీష్టం మేరకు శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విజయ డంఖా మోగించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన విషయాన్ని మర్చిపోవద్దని, కాంగ్రెస్ పార్టీలో ఎన్ని వర్గాలు ఉన్నా రాబోయే కాలంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న స్థానిక ఎన్నికల్లో కార్యకర్తలు, నాయకులు వర్గాల భేదం లేకుండా ఒకే తాటిపై నడిచి కాంగ్రెస్ పార్టీకి విజయాన్ని అందించి తీరుతారని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకై ఆర్థిక ఇబ్బందులు ఎన్ని ఎదురైనా అనితర సాధ్యమైన అన్ని అడ్డంకులను అధిగమించి పథకాల అమలు తీరును గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న స్థానిక ఎన్నికల్లో గ్రామ పంచాయతీల వారీగా కాంగ్రెస్ జెండాను ఎగురవేసి జడ్పిటిసి లను ఎంపీటీసీలు, ఎంపీపీ లను సర్పంచ్ లను అత్యధిక మెజారిటీతో గెలిపించుక తీరుతామని స్థానిక బిఆర్ఎస్ నాయకులకు సవాల్ విసిరారు. ఈ సమావేశంలో తోలెం అర్జున్ ,నవ్వాతి శీను, మద్దెల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.




## ఎక్సలెంట్ భాష హై స్కూల్ లో ముందస్తు సంక్రాంతి వేడుకలు.

జనసముద్రం న్యూస్, పినపాక, జనవరి 11.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం, బయ్యారం క్రాస్ రోడ్ నందుగల ఎక్సలెంట్ భాష హై స్కూల్ నందు ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా జరిగాయి. పచ్చని మామిడాకు తోరణాలు, బంతి చామంతుల గూభలింపులు ,రంగు రంగుల ముగ్గులు, ముగ్గల్లో గొబ్బిళ్లు, కొత్త బియ్యం కలపోతలు , సాంప్రదాయానికి అద్దం పట్టే వస్త్రధారణలో పిల్లల సమూహంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా గత దశాబ్ద కాలంగా నిర్వహిస్తున్న ఎక్సలెంట్ భాష హై స్కూల్ లో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి.ఈ సందర్భంగా విద్యార్థినిలకు ముగ్గుల పోటీలు నిర్వహించగా చక్కని కళాత్మకమైన ముగ్గులు వేసి సంబరాలు జరుపుకున్నారు.సంక్రాంతి పండుగ, ముత్యాల ముగ్గుల గంగిరెద్దుల సందళ్లు , భోగి పండుగ ప్రాముఖ్యత గురించి ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ యూసఫ్ షరీఫ్ విద్యార్థులకు తెలియజేశారు.ముగ్గుల పోటీలో గెలుపొందిన విద్యార్థినీలకు ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ కరస్పాండెంట్ ఎండి ఖాదర్, ఎండి యూసఫ్ షరీఫ్, డైరెక్టర్స్ ఎండి యాకూబ్ షరీఫ్, నర్సారెడ్డి, బండారు నరేంద్ర , ప్రిన్సిపాల్ అంకం సురేష్, పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## ఇంటికి పోదాం చలో చలో

జనసముద్రం న్యూస్, జనవరి 11 దస్తురాబాద్: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం విద్యాలయాలకు సెలవులో ప్రకటించడంతో శనివారమే మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు పెట్టే బేడ సర్దుకొని ఇంటి బాట పట్టారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన తల్లిదండ్రులు వారి సామాగ్రిని మోసుకుంటూ, ఇతర వాహనాలపై పట్టుకొని వారి పిల్లలను తీసుకుని వెళ్లారు.

## మినీ గోకులాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీనర ప్రసాద్ రెడ్డి



రామాపురం, జనసముద్రం న్యూస్ జనవరి 11: రాయచోటి నియోజకవర్గంలోని పాడి రైతులు ప్రభుత్వం నిర్మించే మినీ గోకులాలను సద్వినియోగం చేసుకోవాలని రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.

శనివారం రామాపురం మండలం, సరస్వతి పల్లెలో నూతనంగా నిర్మించిన మినీ గోకులాన్ని టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ప్రారంభించారు.

ఈ సందర్భంగా టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... పాడి రైతుల సంక్షేమానికి ప్రభుత్వం విశేష కృషి చేస్తోందన్నారు. పశుసంవర్ధక శాఖ అధికారులు, ఉపాధి హామీ అధికారులు సమన్వయంతో నియోజకవర్గానికి మంజూరైన మినీ గోకులాలను 100% పూర్తిచేసిరైతులకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. మినీ గోకులాల వల్ల పాడి పశువులు, ఎండ, వాన, వడదెబ్బకు గుడు కాకుండా ఆరోగ్యంగా ఉంటాయన్నారు. కావున అధికారులు పాడి రైతుల సంక్షేమాన్ని దృష్టిలోఉంచుకొని నియోజకవర్గానికి మంజూరైన మినీ గోకులాలను వెంటనే పూర్తి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు

## చీరలపంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి సతీమణి హరితమ్మ



రాయచోటి, జనసముద్రం డైలీ న్యూస్ జనవరి 11:– రాయచోటి మండలంలోని రాజులకాలనీలో శ్రీమతి లక్ష్మీదేవి ఆధ్వర్యంలో నిర్వహించే చీరల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి సతీమణి హరితమ్మ ముఖ్యఅతిథిగా హాజరై డ్వాక్రా మహిళలకు చీరలు పంపిణీ చేశారు.

సందర్భంగా హరితమ్మ మాట్లాడుతూ.... సంక్రాంతి పండుగ సందర్భంగా శ్రీమతి లక్ష్మీదేవి ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలకు చీరలు పంపిణీ చేయడం ఎంతో శుభప్రదమన్నారు. రాబోయే రోజులలో ఇలాంటి మంచి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని శ్రీమతి హరితమ్మ ఆకాంక్షించారు.

## జనసముద్రం న్యూస్ క్యాలెండర్ ఆవిష్కరించిన సీనియర్ పాత్రికేయులు

అప్పారావు సర్కిల్ కాశీనగరం
జనవరి 11 జనసముద్రం న్యూస్

ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం సీనియర్ పాత్రికేయులు ఓబులవారిపల్లి మండలం ఆంధ్రజ్యోతి సీనియర్ పాత్రికేయులు కోవూరి. హరి, రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం సీనియర్ పాత్రికేయులు ఆంధ్రప్రభ ఓబులవారిపల్లి మండలం పాత్రికేయులు ఇసుకపాటి. చంద్ర జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం సమీపంలో ప్రారంభించారు.



## జనసముద్రం న్యూస్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి



రామాపురం జనసముద్రంన్యూస్ జనవరి, 11 శనివారం రామాపురం మండలం, పార్టీ కార్యాలయంలో నందుజనసముద్రంన్యూస్ క్యాలెండర్ ను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ...

ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా వ్యవహరిస్తున్న పాత్రికేయుల సేవలు అమోఘమన్నారు. ఎప్పుడు ఎక్కడ ఏమి జరిగినా క్షణాల్లో వార్తలను ప్రజలకు చేరవేయడంలో పాత్రికేయుల కృషి అభినందనీయమన్నారు.


ఈ కార్యక్రమంలో సుభహాన్ , షాజహాన్ ,అన్నమయ్య జిల్లాలోని జనసముద్రం న్యూస్ పాత్రికేయులు, రాయచోటి నియోజకవర్గంమద్దిరేవుల రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ అధికారి వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసినరాష్ట్ర ఉపాధ్యక్షులు.



జనసముద్రంన్యూస్ జనవరి, 11
గ్రామ వ్యవసాయ సహాయకుల సంక్షేమ సంఘం (360/2022) రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ తొర్లపాటి కుమార్ జిల్లా అధ్యక్షుడు బొడ్డేపల్లి వినోద్ కుమార్ మరియు జిల్లా కార్యదర్శి గుడిదల బాలర్జున్ ఆధ్వర్యంలో గౌరవ జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ హబీబ్ భాషా ని మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యవసాయ అధికారి సంఘం అధ్యక్షుడు శ్రీ బాలిన వెంకటేష్ మరియు చౌలం పవన్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ హబీబ్ భాషా చేతుల మీదుగా అపవావా జిల్లా అసోసియేషన్ క్యాలెండర్ 2025 ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా ట్రెజరర్ తాడిగడప శ్రీమతి స్వర్ణలత , వైస్ ప్రెసిడెంట్స్ శ్రీ పంజా కాళీ ప్రసాద్ , వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ మెంతుల రవిచంద్ర జాయింట్ సెక్రెటరీస్ శ్రీ వేములూరి రాజు శ్రీ కంపసాటి శివ నాగరాజు మరియు ఇతర వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

## గోకులం షెడ్ ను ప్రారంభించిన కోడిపల్లి పంచాయతీ కన్వీనర్ తిప్పేస్వామి ఉపసర్పంచ్ రఘు



అగలి ప్రతినిధి జనసముద్రంన్యూసజనవరి 11, అగలి మండల పరిధిలోని కొడిహల్లి పంచాయతీ దాసేదొడనహళ్లి గ్రామంలో రంగనాథప్ప అనే రైతుకు కూటమి ప్రభుత్వం ద్వారా గోకుల్ షెడ్ ను రైతుకు నిర్మించడం జరిగింది . శనివారం దాసేగౌడనహళ్లి గ్రామంలో రంగనాతప్ప అనే రైతు గోకులం షెడ్ ప్రారంభించారు,


ఈ కార్యక్రమం లో ఏపీవో, శివన్న, టిడిపి నాయకులు కుమార్, డాబ రంగా, కోడిహళ్లి రమేష్, పూలపల్లి సునీల్ రంగారెడ్డి మరియు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు , సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మరియు తిప్పేస్వామికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## నగర పంచాయతీ మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం 21, 000 ఇవ్వాలి



జనసముద్రం న్యూస్ జనవరి 11: ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్. సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు చింతలపూడి నగర పంచాయతీ కార్యాలయం వద్ద రాష్ట్రవ్యాప్త సమ్మె సందర్భంగా ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలను నేటి వరకు అమలు చేయక కాలయాపన చేస్తూ ఉండటంతో నిరసన కార్యక్రమం శిబిరాన్ని యూనియన్ కార్యదర్శి టి. విజయ రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ వి ఎస్ నారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వం 2024లో రాష్ట్రవ్యాప్త మున్సిపల్ కార్మికుల సమ్మె సందర్భంగా ఇచ్చినటువంటి హామీలను జి. ఓ. రూపంలో విడుదల చేయాలని, ఇంజనీరింగ్ కార్మికులకు స్కిల్డ్, సెమీ స్కిల్డ్ వేతనాలు అమలు చేయాలని, జి ఓ. నెంబర్ 36 ప్రకారం 21 వేతనం ఇవ్వాలని, ప్రమాద ఎక్స్గ్రేషియో అమల పరచాలని, 62 సంవత్సరాలకు సర్వీసును పెంచాలని ఇచ్చినటువంటి హామీలు అమలు చేయక నిర్లక్ష్యం వహిస్తున్నారని ఇప్పటికే దప దఫాలుగా ఆందోళన కార్యక్రమంచేపట్టామని సమస్యల పరిష్కరించకపోతే రాబోయే కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేయడానికి కూడా వెనకాడ బోమని అన్నారు. ఈ కార్యక్రమానికి వివిధ పార్టీల నాయకులు, వివిధ ప్రజా సంఘాలు మద్దతు తెలపారు.

## మండాదిలో గోకులం షెడ్డు ప్రారంభించిన కూటమి పార్టీ నాయకులు



జనసముద్రంన్యూస్, వెల్దుర్తి, జనవరి 11. పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని మండాది గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా గోకులం షెడ్డును శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కూటమి పార్టీ నాయకులు కుర్రి శివారెడ్డి, గుజ్జుల పాపిరెడ్డి తదినంతరం మీడియాతో మాట్లాడుతూ పాడి రైతుల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గోకులం షెడ్డు నిర్మించుకొని పాడిపంటలతో రైతులు సంతోషంగా జీవించాలని వారు తెలియజేశారు. అలాగే ఇప్పటివరకు వెల్దుర్తి మండలం లో 25 గోకులం షెడ్డులకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అలాగే మరో 40 గోకులం షెడ్డులకు అనుమతులను జారీ చేసిందని తెలిపారు. అలాగే పాడి రైతులు ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రసాదరావు, ఏపీ డి కొరిట మల్లికార్జునరావు, ఏపీ ఓ రేఖ జ్యోతి, ఈసీ, టీ ఎ, బి ఆర్ టి మరియు ఎఫ్ ఎ లు రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్రి శివారెడ్డి, వెల్దుర్తి మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు గుజ్జుల పాపిరెడ్డి, కూటమి పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా పల్లె పండుగ మినీ గోకులాల ప్రారంభోత్సవాలు





జనసముద్రంన్యూస్, జనవరి 11. పల్నాడు జిల్లా కారంపూడి మండలం లో పల్లె పండుగ మినీ గోకులాల ప్రారంభోత్సవాలు కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా కారంపూడి మండలంలోని పెద్దకోదమగుండ్ల, గాదేవారిపల్లి, వేపకం పల్లి గ్రామపంచాయతీలలో పలు గోకుల షెడ్లు ప్రారంభోత్సవం కార్యక్రమం నిర్వహించారు టిడిపి సీనియర్ నాయకులు పంగులూరు అంజయ్య. మాజీ మండల అధ్యక్షులు బోర్నేడి శ్రీనివాసరావు,చప్పిడి రాము, యూత్ నాయకులు జివిఎన్ఆర్,కారంపూడి టౌన్ టీడీపీ అధ్యక్షుడు కటికలబాలకృష్ణయూత్అధ్యక్షుడుబోర్నేడికోటి, నరమాలపాడుటిడిపినాయకుడు మునుగోటి సత్యం, అసిస్టెంట్ వైద్యాధికారి బ్రహ్మం మరియు పట్టణ మండల పరిధిలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## నకరికల్లు కాల్వకట్ట సిపిఐ ఆఫీస్ కార్యాలయం వద్ద భారత గడ్డపై సిపిఐ కి వందేళ్లు

- సిపిఐ జెండా ఆవిష్కరించిన పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు
- పోరాటాలు త్యాగాలు చేసిన పార్టీ సిపిఐ
-గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదలకి మూడు సెంట్లు స్థలాన్ని పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు స్థలం ఇవ్వాలని సిపిఐ డిమాండ్
- నకిరేకల్లు హరిచంద్రాపురం ఎత్తిపోతల పథకాన్ని త్వరిత గతిన పూర్తి చేయాలి
- నకరికల్లు, నరసరావుపేట చిలకలూరిపేట వయా చీరాల రహదారిని నాలుగు లైన్లుగా విస్తరింప చేయాలి
- విద్యుత్ స్మార్ట్ మీటర్లు తొలగించాలన్న సిపిఐ పార్టీ



జనసముద్రంన్యూస్, జనవరి 11. పల్నాడు జిల్లా నకరికల్లు మండల గ్రామాలలో ప్రభుత్వం బిగించిన విద్యుత్ స్మార్ట్ మీటర్లు తొలగించాలంటూ సిపిఐ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ నాయకులు, కార్యకర్తలు సిపిఐ జిందాబాద్, విద్యుత్ స్మార్ట్ మీటర్లుతొలగించాలని,రైతులుపండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడుస్తున్నా సామాన్య ప్రజలపై భారాలు మోపుతుందని అన్నారు. విద్యుత్ ఛార్జీలు, నిత్యావసర సరుకుల ధరలు పెంచి ప్రజలు నడ్డి విరుస్తుందని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని అన్నారు. ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన విధంగా గ్రామాలలో పేద ప్రజలకు 3 సెంట్లు, పట్టణాలలో 2 సెంట్లు స్థలము ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదే విధంగా గ్రామాలో బిగించిన విద్యుత్ స్మార్ట్ మీటర్లను తొలగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యదర్శి చక్రవరం సత్యనారాయణరాజు, సిపిఐ మండల నాయకులు కె. నాగేశ్వరావు, ఎఐటియుసి ఏరియా అధ్యక్షులు ఉప్పలపాటి రంగయ్య , సిపిఐ తప్పెట్ల పుల్లయ్య, గాది కుమారి, నారాయణ,మంగమ్మలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా వడ్డే ఓబన్న రాష్ట్రస్థాయి మొదటి జయంతోత్సవం

- చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన డి.ఆర్.ఒ మధుసూదనరావు
- జిల్లా బి.సి.సంక్షేమశాఖాధికారి కె.సురేష్ బాబు అధ్యక్షతన జరిగిన ఉత్సవం.
- పాల్గొన్న వడ్డెర కులస్తులు ప్రజాసంఘాలు మరియు ప్రభు త్వ బి.సి సంక్షేమ సంఘం అధికారులు.



రాయచోటి కలెక్టరేట్ ,
జనసముద్రం డైలీ న్యూస్ జనవరి, 11

మొదటితరం స్వాతంత్ర్య సమర యోధుడు వడ్డె ఓబన్న రాష్ట్ర స్థాయి జయంత్యోత్సవాల్లో భాగంగా అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మొదటి అధికారికవేడుకలనుజిల్లాబి.సి.సంక్షేమశాఖాధికారుల అధ్వర్యంలో ఘనం గా నిర్వహించారు.

ఈకార్యక్రంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డి.ఆర్.ఓ మధుసూదనరావు ఓబన్న చిత్ర పటానికి పూలమాలవేసి నివాళుల ర్పించారు.అనంతరం జిల్లా బీ.సీ సంక్షేమశాఖాధికారి అధ్యక్షతన సభాభవనంలో డి.ఆర్.ఒ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెల్లదొరలు నియమించిన గ్రామరక్ష కుడైనప్పటికీ రైతులనుండి బల వంతపు శిస్తువసూళ్లను ఎదిరించి యుద్ధం చేసిన మొట్టమొదటి భార తీయయోధుడిగా వడ్డే ఓబన్న సిపాయిల తిరుగుబాటుకు స్ఫూర్తి నిచ్చారని అన్నారు.వడ్డె ఓబన్న జయంతిని ఇంతమంది సమక్షంలోజరుపుకుంటున్నందుకుఆనందంగాఉంద నిజిల్లాబీ.సీసంక్షేమశాఖాధికారికే.సురేష్‌బాబుఅన్నారు.వడ్డెర,బోయ,చెంచు,లంబాడి,లాంటిసంచారజాతులలో తిరుగుబాటు చేసి వారికి యుద్ధ మెలుకువలను నేర్పి 900 మంది సైన్యంతో బ్రిటిష్ ప్రభుత్వాన్ని మూడుసార్లు యుద్ధంలో ఓడించిన ఘనుడని హ్యూమన్ రైట్స్ అడ్వ కేట్ టి.ఈశ్వర్ అన్నారు.వడ్డెర్ల సుదీర్ఘ పోరాటఫలితంగా వడ్డే ఓబన్న జయంతిని రాష్ట్రస్థాయి పండుగగా ప్రకటించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి వడ్డెర కులసంఘం నాయకుడు కె.జీవానందం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.పోరాటపటిమ,తెగింపు,పౌరుషం,సాహసం వడ్డెరలరక్తంలో భాగమని ఆయన న్నారు.డాక్టర్ డి. లక్ష్మీ ప్రసాద్ సీని యర్ సివిల్ సర్జన్ మాట్లాడుతూ జీ.వో విడుదలై అతికొద్ది రోజులైన న్నప్పటికీ బీ.సీ సంక్షేమ శాఖాధి కారులు ఇంత గొప్ప సమావేశాన్ని ఏర్పాటు చేసి ఓబన్న గొప్పతనాన్ని ప్రజలందరికీ తెలిసేలాచేయడం అభినందనీయమని అన్నారు. ప్రజాసంఘాలజే.ఏ.సీనాయకుడుపి.రామాంజనేయులు గిరిజనస మాఖ్య ప్రధానకార్యదర్శి విశ్వ నాధనాయక్,ఎ.ఐ.యస్.ఎఫ్ కోటేశ్వరరావు అంబేద్కర్ సేన తా తయ్య,రజకసంఘం నాయకులు రమేష్,శ్రీనివాసులు,న్యాయవాదులునాగముని,నాగార్జున,ఇడ గొట్టు.నాగేశ్వరరావు,పవన్ మాట్లా డారు. మరియు బి.జె.పి యువ మోర్చా నాయకుడు శివప్రసాద్, పవన్, శ్రీరాములు,బి.వి రమణ వడ్డెర విద్యావంతులవేదికనాయకులుచంద్రశేఖర్,మారుతి, రెడ్డె య్య,రామకృష్ణ,రవిశంకర్, వెంక టేష్ రాంప్రసాద్,రామచంద్ర, చిన్నప్పపాల్గొన్నారు.

## మాచర్ల లో ఘనంగా జరిగిన వడ్డే ఓబన్న విగ్రహ ఏర్పాటు, జయంతి వేడుకలు





జనసముద్రంన్యూస్, మాచర్ల, జనవరి 11. పల్నాడు జిల్లా మాచర్ల పట్టణం లోని వేంకటేశ్వర మహాల్ సెంటర్ వద్ద మెయిన్ రోడ్ పై నూతనంగా వడ్డే ఓబన్న విగ్రహం ఏర్పాటు, వడ్డే ఓబన్న జయంతి వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాచర్ల పట్టణ టీడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, మాచర్ల మున్సిపల్ ఛైర్మన్ పోలూరి నరసింహారావు, టీడిపి సీనియర్ నాయకులు యెనుముల కేశవరెడ్డి, వడ్డే ఓబన్న విగ్రహా అధ్యక్షులు కొమెర ఆనంతారములు మరియు వడ్డెర కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సుంకే నాగమ్మ w/o చిన్న మల్లయ్య జ్ఞాపకార్ధం 300 మందికి అన్నప్రసాద భోజనాల పంపిణీ

## శ్రీ వాసవి సేవ అన్నప్రసాద కమిటీ పర్యవేక్షణలో

జనసముద్రంన్యూస్, జనవరి 11.

పల్నాడు జిల్లా కారంపూడి పట్టణము నందు శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద ప్రతి శనివారం శ్రీ వాసవి సేవా అన్న ప్రసాద కమిటీ పర్యవేక్షణలో 300 మందికి అన్న ప్రసాద భోజనాల పంపిణీ కి సహకరించిన దాతలు సుంకే పాలంకయ్య ధర్మపత్ని శైలజ (లేటు) కుమారుడు సుంకే అనిల్ కుమార్ ధర్మపత్ని శివతేజ కూతురు నాగశైల ఉదయ కీర్తి కుమారుడు వెంకట నాగ కనిష్క్, అల్లుడు అందెల నాగరాజు ధర్మపత్ని రేణుకాదేవి 300 మంది భోజనాలకు సహకారం అందించారు. ఈ నారాయణ సేవా కార్యక్రమంలో అన్న ప్రసాద కమిటీ కన్వీనర్ బవిరిశెట్టి రామారావు, కందుకూరి వెంకటేశ్వర్లు, బవిరిశెట్టి గురవయ్య,





వాసవి సేవాదళ్ మహిళా కమిటీ ట్రెజరర్ మాడిశెట్టి పుష్పలత కన్వీనర్ బవిరిశెట్టి సీతామహాలక్ష్మి, చిన్ని అనంతలక్ష్మి, గుండా మహేశ్వరి, కొల్లిపర వెంకటలక్ష్మి కుమారి, పల్లా పద్మ, ఏచూరి లక్ష్మి, సూరే ధనలక్ష్మి, పల్లా భానుతేజ, చింతా సుశీల, ఊటుకూరి వెంకాయమ్మ, తదితరులు

ఈ నారాయణ సేవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నేడు 12.01.2025 ఆస్ట్రేలియా నివాసులు అన్నదానం

## సూర్య .రామిరెడ్డి జ్ఞాపకార్థం



కాశీనగరం అప్పారావు సర్కిల్ జనసముద్రం న్యూస్ జనవరి 11

ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం పెనగలూరు మండలం ఎగవ సిద్ధవరం వాస్తవ్యులు సూర్య. శోభారాణి, కీర్తిశేషులు సూర్య రామిరెడ్డి (ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ప్రధాన అధికారి) కీర్తిశేషులు సూర్య. రామిరెడ్డి, జ్ఞాపకార్థం వారి తనయులు ఆస్ట్రేలియా నివాసులు తనయుడు, సూర్య. నితేష్ రామిరెడ్డి, కోడలు, మాధురి, మనవరాలు ప్రాప్తిని, మరియు కీర్తిశేషులు సూర్య రామిరెడ్డి సతీమణి ధర్మపత్ని సూర్య శోభారాణి 12-01-2025 న ప్రత్యేక అన్నదానం ఏర్పాటు చేయనున్నారు అన్నదాన కార్యక్రమం మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల నుండి రాత్రి 7 గంటల వరకు కొనసాగుతుందని జీవనజ్యోతి ఆనంద నిలయం బృందం ఒక ప్రత్యేక ప్రకటన ద్వారా తెలిపారు.

ఇలాగే మకర సంక్రాంతి సందర్భంగా అన్నదానం చేయదలచిన దాతలు మరియు వస్త్ర దానం చేయదలచిన దాతలు క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించి స్వయంగా సందర్శించి అందించగలరని ప్రత్యేక ప్రకటన ద్వారా తెలిపారు 9703105755,9440883354,9030068619,7382868619,8501005384,7893603901,8096480915,7386101853.

# స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న త్యాగాలు, భావి తరాలకు స్ఫూర్తిదాయకం

## రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

రాయచోటి, జనసముద్రం న్యూస్ జనవరి11:

స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న త్యాగాలు, భావి తరాలకు స్ఫూర్తిదాయకమని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.

శనివారం రాయచోటి పట్టణంలోని స్టేట్ గెస్ట్ హౌస్ నందు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాల సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ..

..స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి



ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు

వడ్డె ఓబన, 11 జనవరి 1807న నంద్యాల జిల్లా, సంజమల మండలంలోని నొస్సం గ్రామంలో జన్మించారు. ఆయన వడ్డె సుబ్బన్న మరియు సుబ్బమ్మ దంపతులకు జన్మించారని, వడ్డె ఓబన్న గ్రామ రక్షకునిగా (తలారి) గా పని చేసే వారన్నారు. వడ్డే ఓబన్న స్వాతంత్ర సమరయోధుడు యుద్ధ వీరుడు సర్వ సైన్యాధ్యక్షుడు గెరిల్లా యుద్ధ వీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కి సర్వ సైన్యాధ్యక్షుడుగా ఉండి ఆనాటి బ్రిటిషర్లపై అక్రమ పన్ను వసూళ్లకు పాల్పడుతున్నందుకు మన దేశం స్వాతంత్రం కొరకు ఆనాడే పోరాడి ప్రాణ త్యాగాలు చేశారన్నారు.

ఈ కార్యక్రమంలో పరుగు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ బాల సుబ్రహ్మణ్యం ... "డాక్టర్ రేట్ సర్టిఫికెట్"... అందుకున్నారు

**- రైల్వే కోడూరు వాస్తవ్యుడు ఎస్ బాల సుబ్రమణ్యం నకు జనవరి 10వ తేదీన "గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ" వారు చెన్నైలో గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు**

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్

జనవరి 11 జన సముద్రం న్యూస్

గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ చైర్మన్ మరియు ఛాన్సలర్ డాక్టర్ పి.మాన్యుల్, వైస్ ఛాన్సలర్ జస్టిస్ డాక్టర్ కె.వెంకటేశాన్,తమిళనాడు రాష్ట్ర ప్రిన్స్ పల్ సెక్రటరీ కె. సంపత్ కుమార్ ఐ ఎ ఎస్ గారి చేతులు మీదుగా డాక్టరేట్ అందుకున్నారు

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథితులుగా డాక్టర్ డి. తంగరాజు ఐ పి ఎస్ తమిళనాడు డాక్టర్ కె. రాజారాం ఐ పి ఎస్ తమిళనాడు డాక్టర్ ఎన్.రామచంద్రన్ ఐ పి ఎస్ పుదుచ్చేరి కళింగ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ చంద్రప్ప సిద్దప్ప శ్రీలంక సైన్స్ అండ్ టెక్నాలజీ కార్పొరేషన్ చైర్మన్ ఎస్ కె. క్రిల్ సుదువెళ్ళ నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ గాస్టన్ దాచెరీ, ప్రొఫెసర్ డాక్టర్ ఇంక్ క్రిస్టియన్ ఎరిక్ స్టాలర్ పాల్గొన్నారు.







# ఏపీఎండిసీ కార్మికుల సమస్యలు పరిష్కారానికి సత్వర చర్యలు

## రాష్ట్ర రవాణ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హామీతో సమ్మె విరమించిన ఏపీఎండీసీ కార్మిలు

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్

జనవరి 11 జనసముద్రం న్యూస్

అన్నమయ్య జిల్లా రైల్వే కోడూర్ నియోజకవర్గంలోని ఓబులవారిపల్లి మండలం ఏపీఎండిసీ కార్మిక సంఘాల సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.

శనివారం ఓబులవారిపల్లె మండలం, ముక్క వారిపల్లెలోని కుడా చైర్మన్ కార్యాలయం నందు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఏపీఎండిసీ కార్మిక సంఘాల సమస్యలపై సంబంధిత అధికారులు, కార్మికులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



మాట్లాడుతూ....గతతొమ్మిది రోజులుగా ఏపీఎండిసీ కార్మిక సంఘాలు తమ సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేయడం జరుగుతుందన్నారు. ఏపీఎండిసీ కార్మిక సంఘాల సమస్యలపై ఏపీఎండిసి మేనేజింగ్ డైరెక్టర్, ప్రిన్సిపల్ సెక్రెటరీ మరియు గనుల శాఖ మంత్రితో సంప్రదించి జనవరి 25వ తేదీ లోపల సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని కార్మిక సంఘాలకు మంత్రి హామీ ఇచ్చారు. దీంతో వారు తాత్కారికంగా సమ్మె విరమించడం జరిగింది.

ఇందులో ముఖ్యంగా ఏపీఎండిసీ కార్మికులను రెగ్యులర్ చేయాలని, రెగ్యులర్ కార్మికులకు పే స్కేల్స్ కేటాయించాలని, మరియు ప్రమోషన్లు కల్పించాలని, సీఎండీ టెండర్లు ఆపాలని, కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తూ సమ్మె చేయడం జరుగుతుందన్నారు. ఈ సమస్యలన్నీ 25వ తేదీ లోపల పరిష్కరిస్తామని మంత్రి వారికి హామీ ఇచ్చారు. దీంతో వారు తాత్కాలికంగా సమ్మె విరమించడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో ఏపీఎండిసి కార్మిక సంఘాలు, తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం కావాలి అంటే ఐదు కిలోమీటర్ల వెళ్లాల్సిందే

## గిరిజనులు ప్రత్యేక వాహనాలు బాడుగకు తీసుకువెళ్లి తెచ్చుకుంటున్న వైనం



చిట్వేలి జనసముద్రం న్యూస్ జనవరి 11

అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మండల వ్యాప్తంగా ఎండియు వాహనాల ద్వారా బియ్యం పంపిణీ ఎక్కువ భాగం జరుగుతున్నప్పటికీ కొన్ని గ్రామాల పట్ల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు రాజగుంట చెర్లోపల్లి మైలపల్లి అనంపల్లి మాలేమారాపురం లాంటి గ్రామాలలో ఎండి యు వాహనాల ద్వారా బియ్యం పంపిణీ జరగడం లేదు గత రెండు సంవత్సరాల నుంచి బియ్యం పంపిణీ జరగకపోయినా అధికారులు నిర్లక్ష్యం వారి పాలిట శాపంగా పరిమళిస్తుంది అధికారుల సమన్వయ లోపం ప్రస్ఫుటంగా కనబడుతుంది బాధ్యత తాసిల్దారుదా పౌరసరఫరాల శాఖ అధికారులుగా మండల ఎంపీడీవోదా అన్నది అర్థం కావడం లేదని ప్రజలు చర్చించుకుంటూ ఉన్నారు ముఖ్యంగా పౌరసరఫరాల శాఖ అధికారులు మరియు రెవెన్యూ అధికారులు కచ్చితంగా బియ్యం పంపిణీ సక్రమంగా జరిగేటట్లు చూడాలి ప్రజలు దాదాపు ఐదు కిలోమీటర్ల వరకు వెళ్లి బియ్యం తెచ్చుకోవాల్సిన దుస్థితి. ఇంకా కొనసాగుతోంది గత ప్రభుత్వ పాలనలోనే అధికారులు వ్యవహరిస్తున్నట్లు ప్రస్తుత ప్రభుత్వంలో కూడా వ్యవహరిస్తున్నారు ఇది ఎంతవరకు సమంజసం చెర్లోపల్లి పంచాయతీ పాత అనుంపల్లి గ్రామంలో యానాదులు దాదాపు పది నుండి 15 కుటుంబాల వాళ్ళు నివాసం ఉంటున్నారు వారి పరిస్థితి ఆటోలలో బాడుగ కు తీసుకుని దాదాపు 5 కిలోమీటర్ల ప్రయాణించి చెర్లోపల్లి రేషన్ షాప్ కి వెళ్లి బియ్యం తెచ్చుకుంటున్నారు ఇటీవల సాయంత్రం పూట ఆటోల కోసం వెయిట్ చేసి అవి రాకపోవడంతో రెండు కిలోమీటర్ల వరకు నడిచి మెయిన్ రోడ్డు లో నిలబడి అక్కడ నుండి ఆటోలో బియ్యం తెచ్చుకుంటున్నారు అంటే కనీసం అధికారులకు సమస్యనుపరిష్కరించాలిఅన్నఆలోచన కూడా లేకపోవడం బాధాకరమని సమస్యను పరిష్కరించడంలో ఎందుకు అలసత్వం ప్రదర్శిస్తున్నారని ప్రజలు తీవ్రస్థాయిలో విమర్శిస్తున్నారు తక్షణమే జిల్లాస్థాయి ఉన్నత అధికారులు జోక్యం చేసుకొని ఆ గ్రామాలలో ఎండియు వాహనాలు అందుబాటులోకితెచ్చిగిరిజనులకుఉపశమనంకలిగిస్తారని ప్రజలు ఆశిస్తున్నారు

# మినీ గోకులం పథకంతో పాడి రైతులకు ప్రయోజనం:గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**- రూరల్, నందివాడ మండలాల్లో మినీ గోకులం షెడ్డులను ప్రారంభించిన ఎమ్మెల్యే....**

**- గుడివాడ, నందివాడ మండలాల్లో రూ.1.50 కోట్లతో....66 గోకులం షెడ్లు నిర్మాణ దశల్లో ఉన్నాయి**

జనసముద్రం న్యూస్

గుడివాడ ప్రతినిధి. జనవరి. 11.

గుడివాడ రూరల్, నందివాడ రాష్ట్రంలో రైతాంగ అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని... మినీ గోకులం పథకంతో పాడి రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు.

గుడివాడ రూరల్ మండలం లింగవరం, నందివాడ మండలం చిన లింగాల గ్రామాల్లో

మహాత్మ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా నిర్మాణం పూర్తి చేసుకున్న మినీ గోకులం షెడ్డులను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శనివారం సాయంత్రం ప్రారంభించారు. అనంతరం స్థానిక రైతులతో కలిసి గోకులం షెడ్డులో ఎమ్మెల్యే రాము ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా లింగవరం, చిన్న లింగాల గ్రామస్తులు ఎమ్మెల్యే రాముకు ఘన స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ..కూటమి ప్రభుత్వం రాకతో రైతులకు మంచి రోజులు వచ్చాయన్నారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంతో గ్రామాల్లో అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు.

సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్





కృషి, కేంద్ర ప్రభుత్వం సహకారంతో గత ఐదేళ్లుగా స్తంభించిన అభివృద్ధి పనులు రాష్ట్రవ్యాప్తంగా తిరిగి ప్రారంభం కావడం సంతోషకరమని ఎమ్మెల్యే రాము హర్షం వ్యక్తం చేశారు.గుడివాడ మండలంలో 51,నందివాడ మండలంలో 15 మొత్తం రూ.1.50 కోట్లతో 66 గోకులం షెడ్డులు మంజూరు కాగా.... వాటిలో 99% పైగా గోకులం షెడ్డుల నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయని, అత్యధిక నిర్మాణాలు తుది దశకుచేరుకున్నాయని ఎమ్మెల్యే రాము వెల్లడించారు. లక్షలాది రూపాయలతో నిర్మించి మినీ గోకులం షెడ్డుల నిర్మాణానికి రైతులు కేవలం 10% భాగస్వామ్యం ఉంటే సరిపోతుందని, మిగిలిన 90% ప్రభుత్వమే భరిస్తుందని తెలియజేశారు.

మినీగోకులంపథకంతోరైతులకువిస్తృతప్రయోజనాలు ఉంటాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము పునరుద్ఘాటించారు.

ఈ కార్యక్రమంలో గుడివాడ బిజెపి ఇంచార్జ్ దావులూరు సురేంద్రబాబు, మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, టిడిపి నాయకులు చిరంజీవి రెడ్డి, మందపాటి గోపాలస్వామి, గాదిరెడ్డి చిన్నబాబు, గాదిరెడ్డి మనోహర్, తోట మురళి, మల్లీ రెడ్డి స్వామి బాబు, నర్సారెడ్డి, మార్క్ రాజ్, కాటూరి ఏసు పాదం, చొప్పర రవికుమార్, సిహెచ్ రామ్మోహన్, ఎండిఓ విష్ణు ప్రసాద్, ఏపీవో దేవానంద్ రాజ్,.....నందివాడ మండల టిడిపి అధ్యక్షుడుదానేటి సన్యాసిరావు, మండల టిడిపి నాయకులు చాట్రగడ్డ రవి, రాధాకృష్ణ, సాల్మన్ రాజ్, కమలయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు చిన్న రాంబాబు, కొలకలేటి సతీష్, నీటి సంఘం ప్రెసిడెంట్ ఆత్కూరు వెంకటరమణ, పలకలేటి భవాని ప్రసాద్, మురళి, ఉమా, ప్రదీప్,ఈవో పి ఆర్ డి భాష, టి ఏ నాగేశ్వరరావు, ఈసీ సుధాకర్ రెడ్డి, శోభన్ బాబు, గుడివాడ రూరల్ మరియు నందివాడ మండల ఎంజిఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది,పంచాయతీ మరియుసచివాలయం ఉద్యోగులు,పెద్ద సంఖ్యలో రైతులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద 163 వ జయంతి ఉత్సవాలు

జనసముద్రంన్యూస్, జనవరి 11, మాచెర్ల.

శ్రీ రామకృష్ణ సేవా సమితి మాచర్ల వారి ఆధ్వర్యంలో 12. 1. 2025 ఆదివారం రోజున 163 వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు శ్రీ రామకృష్ణ సేవాసమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి తెలిపారు. ఆదివారం ఉదయం 8 గంటలకు ఖమ్మంపాడు గ్రామంలో ప్రారంభమై తర్వాత గన్నవరం, తుమ్మూరు కోట గ్రామంలో పూర్తిచేసుకుని చివరిగా మాచర్ల పట్టణంలో ఉన్న ఆర్ అండ్ బి బంగ్లా ఎదురుగా ఉన్న స్వామి వివేకానంద విగ్రహం దగ్గర ముగింపు ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు గోవింద రెడ్డి తెలిపారు.

మాచర్లలో ఆర్ అండ్ బి బంగ్లా ఎదురుగా ఉన్న స్వామి వివేకానంద విగ్రహం దగ్గర జరగనున్న ఉత్సవాలకు పూజ్యులు, పెద్దలు గురజాల డిఎస్పి బి.ఎల్.ఎన్ జగదీష్ గారు హాజరవుతారని ఈ సందర్భంగా గోవింద రెడ్డి తెలిపారు .ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు ముఖ్యంగా యువతహాజరైకార్యక్రమాన్నిదిగ్విజయం చేయవలసిందిగా ప్రార్థిస్తున్నాము.

# ఘనంగా మినీ గోకుల షెడ్లు ప్రారంభోత్సవాల్లు పాల్గొన్న

## ప్రభుత్వ అధికారులు కూటమి నాయకులు

జనసముద్రం న్యూస్ జనవరి 11 ( పామిడి )

పామిడి మండల పరిధి లో ఉన్నటువంటి వివిధ గ్రామ పంచాయతీలలో శనివారం రోజున మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా గజరాంపల్లి, పాల్యం, సొరకాయల పేట, వివిధ గ్రామాల్లో కొత్తగా నిర్మించిన 32 గోకులం షెడ్స్ ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీ శ్రీనివాస రెడ్డి , ఎంపిడిఓ తేజోష్ణ, మండల అధికారులు,ప్రజా ప్రతినిధులు, టిడిపి నాయకులు, మండల కన్వీనర్ ముసలి రెడ్డి, బో ల్లు శ్రీనివాస్ రెడ్డి, కత్తిమల ప్రభాకర్, జింకల సంజయ్ కుమార్, అంజి నాయక్, పాళ్యం సర్పంచ్ రామాంజనేయులు, సొరకాయల పేట సర్పంచ్ మూలి



నాగేశ్వర్‌రెడ్డి,ఉపాధిహామీసిబ్బందితదితరులుపాల్గొన్నారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram



## బిఆర్ఎస్ కార్యాలయంపై దాడికి నిరసనగా పోలీస్ స్టేషన్ ఎదుట బిఆర్ఎస్ ధర్నా

యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి. 11,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై యువజన కాంగ్రెస్,ఎన్ ఎస్ యు ఐ కార్యకర్తల దాడికి నిరసనగా పట్టణ పోలీస్ స్టేషన్ ఎదుట బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా.స్టేషన్ ఎదుట కూర్చుని నిరసన తెలిపిన బిఆర్ఎస్ శ్రేణులు.



## భువనగిరి కలెక్టరేట్లో వడ్డే ఓబన్న జయంతి

యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి. 11,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వడ్డే ఓబన్న జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ స్వతంత్ర పోరాటంలో వడ్డే ఓబన్న వీరోచిత పోరాటం భావితరాలకు చాటి చెప్పాలని అన్నారు.ఓబన్న 1940లో బ్రిటిష్ వారి భూమిశిస్తుకు వ్యతిరేకంగా పోరాడారన్నారు.

## బిఆర్ఎస్ ఆఫీస్ పై కాంగ్రెస్ ఎన్ఎస్యుఐ నాయకుల దాడిని ఖండిస్తున్నాం

### -బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా జనవరి. 11,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:



జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్,ఎన్ ఎస్ యు ఐ నాయకుల దాడిని ఖండించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి.ఇదేనా మీ ప్రజా పాలన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారంటీలపై ప్రశ్నిస్తే బిఆర్ఎస్ పార్టీ నేతలపై మరియు కార్యాలయాలపై దాడుల .ఇదేనా ఇందిరమ్మ రాజ్యం ముఖ్యమంత్రి.పోలీసుల సమక్షం లోనే కార్యాలయాలపై దాడులు అలాగే కార్యకర్తలపై కూడా దాడులు రాష్ట్రంలో గాడి తప్పిన లా అండ్ ఆర్డర్.యదేచ్ఛగా కాంగ్రెస్ నాయకుల దాడులు,దాడిలో పూర్తిగా ధ్వంసమైన కార్యాలయం ఫర్నిచర్,దాడులకు పాల్పడిన వారిని తక్షణమే అరెస్ట్ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని చింతల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు.





## బి ఆర్ఎస్ కార్యాలయం పై దాడి చేసిన కాంగ్రెస్ నాయకులు శిక్షించాలి

### ఆర్ ఎస్ నాయకులు రోడ్ల పైన నిరసన

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి యాదాద్రి భువనగిరి బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై యువజన ఎన్ ఎస్ యు కాంగ్రెస్ బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి , పైళ్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మీడియా సమావేశం మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పరుష పదజాలంతో పదేపదే అనుచిత వ్యాఖ్యలు చేయడంతో నిరసన వ్యక్తం చేయడానికి పార్టీ కార్యాలయానికి వెళ్లిన యువజన కాంగ్రెస్ నాయకులు అదే సమయంలో అక్కడ బిఆర్ఎస్ నాయకులు తమతో వాగ్వాదం ఘర్షణకు దిగడంతో దాడి చేసినట్లు యువజన కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు దాడి చేసిన యువజన కాంగ్రెస్ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు పార్టీ కార్యాలయాన్ని పరిశీలించిన బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి అనంతరం భువనగిరి పట్టణ పోలీస్ స్టేషన్ ఎదుట బిఆర్ఎస్ కార్యకర్తలతో నిరసన, ధర్నా చేశారు.ధర్నా చేస్తూ ఆందోళన చేస్తున్న క్రమంలోనూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నీ అనుచిత వ్యాఖ్యలతో నినాదాలు చేసిన బిఆర్ఎస్ కార్యకర్తలు పార్టీ కార్యాలయం పైన దాడి చేసిన యువజన కాంగ్రెస్ నాయకుల పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ పథకాల అమలుకు జనవరి 26 టార్గెట్

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

- అట్టడుగు వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఇందిరమ్మ ఇండ్ల పథకం , ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ, రైతు భరోసా





మెదక్ జిల్లా ప్రతినిధి, జనవరి 11 ( జనసముద్రం న్యూస్):-

జిల్లాలో పకడ్బందీగా అమలు చేసేందుకు జాబితా ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్రాజ్ అధికారులను ఆదేశించారు. శనివారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిన్న రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కలెక్టర్ల కాన్ఫరెన్స్లో చర్చించిన ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ, రైతు భరోసా జిల్లాలో అమలు చేసే విధివిధానాలపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకం సర్వే జిల్లాలో 96% కంప్లీట్ చేయడం జరిగిందని అర్హత గల నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పథకం పగడ్బందీగా అమలు అమలు చేసే దిశగా చర్యలు చేపట్టాలన్నారు , రైతుల సంక్షేమం, నిరుపేద కుటుంబాల అభివృద్ధి కోసం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల ప్యూరిఫికేషన్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు.రైతు భరోసా పథకంలో అర్హులైన రైతుల వివరాలను క్షేత్రస్థాయిలో సమీక్షించి, లబ్ధిదారుల పేర్లను జాబితాలో చేర్చాలన్నారు.ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన నిరుపేదలకు ఇళ్లు కేటాయించే ప్రక్రియను కూడా వేగవంతం చేయాలన్నారు.ప్యూరిఫికేషన్ ప్రక్రియ 16వ తేదీ నుంచి ప్రారంభించి 20వ తేదీ నాటికి పూర్తిచేయాలన్నారు.16వ నుండి 18వ తేదీ వరకు ఫీల్డ్ పనులు పూర్తి చేసి,19వ తేదీ నాటికి కార్యాలయంలో సమీక్ష జరిపి, తుది జాబితాను 20వ తేదీకి సమర్పించాలన్నారు.21వ నుంచి 24వ తేదీ వరకు గ్రామ సభలు నిర్వహించి,తుది జాబితా ఆధారంగా లబ్ధిదారులను ఖరారు చేయాలన్నారు. ప్రతి మండలాన్ని రెండు భాగాలుగా విభజించి, ప్రతి భాగానికి డిప్యూటీ తహసీల్దార్ను బాధ్యత వహించేలానియమించాలని సూచించారు. డిప్యూటీ తహసీల్దార్ తో పాటు సీనియర్ అసిస్టెంట్ లేదా జూనియర్ అసిస్టెంట్, ఒక కంప్యూటర్ ఆపరేటర్ను కూడా ఉంచుకుని డేటాను సక్రమంగా సమీక్షించి, సరైన పద్ధతిలో సర్వేను పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు జయచంద్ర రెడ్డి ,రమాదేవి, మైపాల్ రెడ్డి, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ శ్రీనివాస్, డిపిఓ యాదయ్య, డిఎస్ఓ సురేష్, అగ్రికల్చర్ అధికారి వినయ్ ,హౌసింగ్ పిడి మాణిక్యం హౌసింగ్ డి ఈ లు, ఈ ఈ లు , ఎంపీడీవోలు, వ్యవసాయ శాఖ ఏడీలు, ఏవోలు తదితరులు పాల్గొన్నారు.

# విదేశీ విద్యా రుణాలు.. కీలకమైన 7 అంశాలు..



ఇటీవలి కాలంలో విదేశీ విద్యను కోరుకునే విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. దీంతో విద్యా రుణాలకు కూడా డిమాండ్ నెలకొంది. వ్యక్తిగత అవసరాలకు అనుగుణమైన విద్యా రుణాలను అందించే నాన్%-%బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీలు ఈ ప్రక్రియలో కీలకంగా మారాయి. ఈ నేపథ్యంలో విద్యా రుణాల కోసం దరఖాస్తు చేసుకోవడానికి ముందు పరిగణనలోకి తీసుకోవాల్సిన 7 కీలకాంశాలపై అవగాహన కల్పించేందుకే ఈ కథనం.

మొత్తం ఖర్చులపై అవగాహన ఉండాలి: విద్యార్థులు విదేశీ ప్రయాణాన్ని ప్లాన్ చేసుకున్నప్పుడు ట్యూషన్తో పాటు వసతి, జీవన వ్యయాలు, ప్రయాణ ఖర్చులు, బీమా, ఇతరత్రా అనుకోకుండా తలెత్తే ఖర్చులన్నింటినీ పరిగణనలోకి తీసుకోవాలి. తద్వారా ఎంత రుణం కోసం దరఖాస్తు చేసుకోవాలనేది తెలుస్తుంది. అవసరానికి మించి తీసుకోవడం శ్రేయస్కరం కాదు. ఈ లెక్కలు వేసుకోవడానికి ఎడ్యుకేషన్ లోన్ ఈఎంఐ కాల్క్యులేటర్, కాలేజ్ కోర్స్ ఎక్స్పెన్సెస్ కాల్క్యులేటర్ వంటి టూల్స్ ఉపయోగపడతాయి. సమగ్ర పరిశోధన అవసరం: ఈ దశ పూర్తయ్యాక, అందుబాటులో ఉన్న వివిధ రుణాల ఆప్షన్లు, అర్హతలు, వడ్డీ రేట్లు, మంజూరు విధానాలు, తిరిగి చెల్లింపులకు సంబంధించిన నిబంధనలు, సహ%-%రుణగ్రహీత అవసరాలు, హామీలు, ప్రాసెసింగ్ ఫీజులపై పరిశోధన

ఖర్చులన్నింటికీ సరిపోయేలా ఉండాలి: కొత్త తరం ఎన్బీఎఫ్సీలు సమగ్ర విద్యా రుణాలను అందిస్తున్నాయి. అంటే ట్యూషన్ ఫీజులు, ప్రయాణ ఖర్చులు, వసతి ఖర్చులు, లెర్నింగ్ డివైజెస్ కొనుగోలు, జీవన వ్యయాలు మొదలైన అన్నింటికీ ఉపయోగపడే విధంగా లోన్స్ ఇస్తున్నాయి. దీనివల్ల ఆర్థిక విషయాల గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేకుండా చదువు, కెరియర్పై దృష్టి పెట్టేందుకు వీలవుతుంది.

డాక్యుమెంటేషన్ ప్రధానం: విద్యార్థులు అవసరమైన అన్ని డాక్యుమెంట్ల చెక్లిస్ట్ తయారు చేసుకోవాలి. వాటన్నింటినీ సరిగ్గా సమర్పిస్తే సకాలంలో రుణాన్ని మంజూరు చేసే అవకాశాలు మెరుగుపడతాయి. వేల్యుయేషన్పై అవగాహన ఉండాలి: రుణ ప్రొఫైల్స్ను మదింపు చేసేందుకు విద్యార్థి%-%కేంద్రీకృత విధానాన్ని కొత్త తరం ఎన్బీఎఫ్సీలు అమలు చేస్తున్నాయి. సహ%-%రుణగ్రహీత ఆర్థిక నేపథ్యంపైనే ఆధారపడకుండా విద్యార్థి అకడమిక్ పనితీరు, ప్రవేశ పరీక్ష స్కోర్లు, ఎంచుకున్న కోర్సు .. యూనివర్సిటీ, భవిష్యత్తు ఉపాధి అవకాశాలు తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుంటాయి. వీలైనంత ముందుగా దరఖాస్తు చేసుకోవాలి: ముందస్తు అప్రూవల్ ప్రక్రియను పూర్తి చేయడానికి, పత్రాలు తనిఖీ చేయడానికి, రుణాన్ని ఖరారు చేయడానికి ఆర్థిక సంస్థకు కొంత సమయం అవసరవుతుంది. సంస్థను బట్టి అప్రూవల్ ప్రక్రియ వివిధ రకాలుగా ఉంటుంది కాబట్టి వీలైనంత ముందుగా దరఖాస్తు చేసుకుంటే నిర్ణీత సమయానికి రుణం మంజూరయ్యేలా చూసుకోవడానికి వీలవుతుంది.

స్మార్ట్ రీపేమెంట్ వ్యూహం ప్లాన్ చేసుకోవాలి: లోన్ తీసుకున్న తర్వాత నుంచి వడ్డీని కొంత కొంతగా కట్టుకుంటూ వెళ్లడం మంచిది. ఎందుకంటే గ్రేస్ పీరియడ్ ఉన్నప్పటికీ ఆ వ్యవధిలో వడ్డీ పడకుండా ఉండదు. ముందు నుంచి చెల్లించడం ప్రారంభిస్తే విద్యార్థులు ఆర్థికంగా మెరుగైన అలవాట్లను పెంపొందించుకోవడానికి ఉపయోగకరంగా ఉంటుంది.

# దుబాయ్లో ఎయిర్ ట్యాక్సీ నిర్వహణకు రంగం సిద్ధం

దుబాయ్లో ఎయిర్ ట్యాక్సీల నిర్వహణకు రంగం సిద్ధమవుతుంది. దుబాయ్ ఎయిర్పోర్ట్ సమీపంలో ఏరియల్ ట్యాక్సీలు నడిచేందుకు వీలుగా 'వెర్టిపోర్ట్'(ఎయిర్ టేకాఫ్, ల్యాండింగ్ అయ్యే ప్రదేశం)లను ఏర్పాటు చేసేందుకు అక్కడి స్థానిక ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్ట్కు దుబాయ్ క్రౌన్ ప్రిన్స్ షేక్ హమ్దాన్ బిన్ మొహమ్మద్ బిన్ రషీద్ అల్ మక్తూమ్ అంగీకారం తెలిపారు. దాంతో దుబాయ్ మొదటిసారి అర్బన్ ఏరియల్ ట్రాన్స్పోర్ట్ సేవలందించే దిశగా ప్రయత్నాలు చేస్తుంది. 3,100 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఏర్పాటు చేయబోయే వెర్టిపోర్ట్లో టేకాఫ్, ల్యాండింగ్ జోన్లు, ఎయిర్క్రాఫ్ట్ ఛార్జింగ్ స్టేషన్లు, టాక్సీ పార్కింగ్ ప్రాంతాలను సిద్ధం చేయనున్నారు. ఏటా సుమారు 1,70,000 మంది ప్రయాణికులను తమ గమ్యస్థానాలకు చేర్చాలనే లక్ష్యం పెట్టుకున్నారు. ప్రపంచ భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ఈ ఎయిర్ కండిషన్డ్ వెర్టిపోర్ట్లను సిద్ధం చేయనున్నారు. ఇందుకోసం అంతర్జాతీయ కంపెనీల సహకారం తీసుకోనున్నారు. జాబీ ఏవియేషన్, స్కైపోర్ట్ సంస్థలు ఈ ప్రాజెక్ట్కు తమ సేవలందించనున్నాయి. జాబీ ఏవియేషన్ విమానాల తయారీ, కార్యకలాపాలకు బాధ్యత వహిస్తుంది. స్కైపోర్ట్ మౌలిక సదుపాయాల రూపకల్పన, నిర్వహణను పర్యవేక్షిస్తుంది. రోడ్స్ అండ్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ (ఆర్టీఏ) కొత్త ప్రాజెక్ట్ను ప్రస్తుత రవాణా వ్యవస్థలతో అనుసంధానిస్తుంది. ఈ ఎయిర్ట్యాక్సీ సర్వీసులను 2026 ప్రారంభంలో అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికారులు తెలిపారు.

జాబీ ఏవియేషన్ తయారు చేసిన ఏరియల్ టాక్సీ ఎస్4 మోడల్ సున్నా ఉద్గారాలతో పర్యావరణ అనుకూలమైన ఎలక్ట్రిక్ వాహనంగా ప్రసిద్ధి చెందింది. అది నిలువుగా టేకాఫ్, ల్యాండ్ అవ్వగలదు. దీని గరిష్ట వేగం 321 కిమీ/గం. ఒకసారి ఛార్జింగ్ చేస్తే 160 కి.మీ వరకు ప్రయాణిస్తుంది. ఎస్4 ఒక పైలట్, నలుగురు ప్రయాణీకులను తీసుకువెళ్లగలదు. సంప్రదాయ హెలికాప్టర్ల కంటే చాలా తక్కువ శబ్దం చేస్తూ ప్రయాణిస్తుంది. ఈ సంవత్సరం ప్రారంభంలో ఆర్టీఏ జనరల్ సివిల్ ఏవియేషన్ అథారిటీ (జీసీఏఏ), దుబాయ్ సివిల్ ఏవియేషన్ అథారిటీ (డీసీఏఏ), ఐ

# ప్రయాణికులకు అసౌకర్యంగా చిట్వేల్ ఆర్టీసీ బస్టాండ్

## పూర్తి చెత్త చెదారంతో నిండిపోయిన మరుగుదొడ్లు

చిట్వేలి జనసముద్రం న్యూస్ జనవరి 11 అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం ఆర్టీసీ బస్టాండు ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తుంది పత్రికలలో వచ్చిన వార్తలకు తక్షణమే స్పందించిన అధికారులు కొంతవరకు అక్కడ పరిస్థితులను పరిసరాలను పరిశుభ్రంగా చేయడం అక్కడ కొంతమంది ఆర్టీసీ అధికారులు కూడా ఉండడం సమంజసంగా ఉన్నప్పటికీ ప్రయాణికులు అక్కడ దిగిన వారికి మరుగుదొడ్లు అందుబాటులో లేక తీవ్ర అవస్థలు పడుతున్నారు చూడడానికి మాత్రమే పైకి శుభ్రంగా ఉంటుంది లోపల మరుగుదొడ్లు లాంటివి చూస్తే అసౌకర్యంగా అపరిశుభ్రతగాఉండడంగమనించవచ్చు బహిరంగ బహిర్గతంగా ఉన్న ప్రదేశాలను మాత్రం శుభ్రంగా తీర్చిదిన్నప్పటికీ మరుగుదొడ్లు వదిలేయడం వల్ల ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు..

ఇక్కడఅధికారులనిర్లక్ష్యంప్రస్ఫుటంగా కనబడుతుంది ఆర్టీసీ అధికారులు తమకు ఏమి సంబంధం లేదు అన్నట్లుగా వ్యవహరించడం తీవ్ర విమర్శలకు



తావిస్తుంది ప్రజలకు ప్రయాణికులకు కనీస సౌకర్యాలు కల్పించవలసిన బాధ్యత ఆర్టీసీ బస్టాండ్ లోఆర్టీసీఆర్టీసీ అధికారులపై ఉందని ఆర్టీసీ బస్టాండ్ లో కూర్చున్న ప్రయాణికులకు కనీస సౌకర్యాలు కల్పించాల్సిన ఆర్టీసీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం ప్రయాణికులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు త్రాగడానికి కనీసం నీటి సౌకర్యం లేదు ఎండలు పూర్తిగా మండుతున్న వేళ ఫ్యాన్లు కూడా లేకపోవడం చాలా బాధాకరము ముఖ్యంగా ఆర్టీసీ సిబ్బంది ఎవరు అక్కడ లేకపోవడంతో ఆర్టీసీ



బస్సులు కూడా బస్టాండ్ లోపలికి వచ్చి పోవడం లేదని ఎండ తీవ్రతకు బయట నిలబడటానికి తీవ్ర ఇబ్బందిగా ఉందని కచ్చితంగా అక్కడ కచ్చితంగా ఆర్టీసీఅధికారినినియమించాలనిప్రజలుముక్తకంఠం తో డిమాండ్ చేస్తున్నారు రాజంపేట డిపో మేనేజర్ బస్టాండ్పైప్రత్యేక శ్రద్ధ కనబరిచి తీవ్ర అసౌకర్యంగా ఉన్న ముఖ్యంగా మరుగుదొడ్లను తొందరగా అనుభవం లేక తీసుకురావాలని బస్టాండ్ లోకి నీటి సౌకర్యం కూడా ఏర్పాటు చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు

# మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి కి ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసిన సుదర్శన్ రెడ్డి





లక్కిరెడ్డిపల్లె జనసముద్రం న్యూస్ జనవరి 11 వైయస్సార్సీపి రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే రెడ్డప్ప గారి రమేష్ కుమార్ రెడ్డి కి అన్నమయ్య జిల్లా ఎంపీపీ సంఘ అధ్యక్షుడు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశాడు ఆయనతోపాటు

మాజీ ఎంపీపీలు అంబాబత్తిన రెడ్డయ్య, తిమ్మిరెడ్డి ఉమాపతి రెడ్డి గారు. వీరి తోపాటు

ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు ధప్పేపల్లి సిద్ధారెడ్డి ,రంగారెడ్డి , కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, సర్పంచ్లు వెంకట నారాయణ రెడ్డి, సిద్ధక నాగిరెడ్డి, రమణయ్య, జనార్ధన్ రెడ్డి, గడ్డం కళ్యాణి ప్రభాకర్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు దస్తగిరి , శంకర్ నాయుడు, జగన్మోహన్ రెడ్డి, లక్ష్మీనారాయణ,మాజీ సర్పంచులు భువనేశ్వర్ రెడ్డి, సుబ్బరాజు, దుర్గయ్య, మాజీ ఎంపిటిసి రామ్మోహన్ శెట్టి, మైనార్టీ నాయకులు చాన్ బాషా, జాకీర్ , బాబ్జాన్, మహమ్మద్ హుస్సేన్,, జాబీర్,, వైయస్సార్సీపీ నాయకులు రవి రెడ్డి, బాలకృష్ణారెడ్డి, మల్ రెడ్డి, సైమన్ రాజ్, నారాయణరెడ్డి, బండ్రెడ్డి శంకర్ రెడ్డి, నారద, సంజీవరెడ్డి, రవి ఆచారి, అశోక్ రెడ్డి, లక్ష్మిరెడ్డి,,విశ్వనాథం, వేమిరెడ్డి రంగారెడ్డి, పప్పిరెడ్డి జయచంద్రారెడ్డి, తాటికుంట్ల ధర్మారెడ్డి,పచ్చిపాల ధర్మారెడ్డి , రాఘవ రెడ్డి,తోపిరెడ్డి గోపాల్రెడ్డి,,మల్రెడ్డి,సభాపతినాయుడు,సుబ్బరాయుడు, వాసుదేవుడు, వెంకటరమణ, రమణయ్య, శంకర్ రెడ్డి, జీవన్ రెడ్డి,బాబు, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, అభిమానులు పాల్గొని రమేష్ రెడ్డి గారికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, గజమాలలు వేసి దుశ్యాలు వాళ్ళతో సత్కరించి, పుష్ప గుచ్చాలు అందజేసిరమేష్రెడ్డి గారికి శుభాకాంక్షలు తెలిపారు.




# మినీ గోకులం షెడ్ ను ప్రారంభించిన ఎంపీపీ

జనసముద్రం న్యూస్,దుర్గి, జనవరి 11. పల్నాడు జిల్లా దుర్గి లో పల్లె పండుగలో భాగంగా మినీ గోకుల షెడ్డును దుర్గి మండలం ఎంపీపీ సునీత సాయి శంకర్ శనివారం ప్రారంభించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమినేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పామిడి లో వడ్డె ఓబన్న జయంతి వేడుకలు



జనసముద్రం న్యూస్ జనవరి 11 ( పామిడి ) పామిడి లో 1 వార్డ్. నందు వడ్డే సాధికార సమితి జిల్లా అధ్యక్షుడు వలిపి రామాంజనేయులు ఆధ్వర్యంలో కొండాపురం గ్రామంలో ఓబన్న గారి చిత్ర పటానికి పుష్ప నివాళులు అర్పించారు.అనంతరం మాట్లాడుతూ రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని తెలుగునాట తొలిసారి సవాల్ చేసిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి మిత్రుడు, జీవితంలోను, పోరాటంలోను, మరణంలోను స్నేహితుడి వెంట నిలిచిన వీరుడు వడ్డే ఓబన్న , నేడు వారి జయంతి జరుపుకోవడం చాలా సంతోషకరమని తెలియజేసారు. వడ్డే ఓబన్న తన స్నేహితుడైన నరసింహా రెడ్డి బాసటగా ఉద్యమంలో ముందువరుసలో నిలిచి, సైన్యాధికారిగా తన సంచార తెగలను ఏక తాటిపై తెచ్చి, బ్రిటీష్ పాలకులతో వీరోచితంగా పోరాడారని.

ఈ పోరాట స్ఫూర్తి భావి తరాలు తెలుసుకోవాల్సిన అవసరం, ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో కొండాపురం గ్రామ జిల్లా వడ్డెర సాధికార సెక్రెటరీ జిల్లా వలిపి రామాంజనేయులు పి శ్రీరాములు జి మారుతి 2వార్డ్ మాజీ కౌన్సిలర్ పి జయరాముడు జి గోగుల మల్లికార్జున నారాయణస్వామి పి లలిప్ పి ఎర్ర స్వామి కొంచెపు ఏమన్నా పి మధు పి ఆంజనేయులు పాల్గొన్నారు.

# నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్



జనసముద్రం న్యూస్ జనవరి 11 ( గుత్తి ) తొండపాడు గ్రామ వాస్తవ్యులు తెదేపా సీనియర్ నాయకుడు సూరగౌని ధనప్ప గౌడ్ ఈ రోజు మరణించడం జరిగింది. ఈ సమాచారం తెలుసుకొన్న గుంతకల్లు మాజీ శాసనసభ్యులు,తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ ఆర్. జితేంద్ర గౌడ్ తొండపాడు గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి పార్థివదేహానికి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించి, కుటుంబ సభ్యులును పరామర్శించడం జరిగింది.

తొండపాడు గ్రామం మరియు గుత్తి తెదేపా శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# లక్కిరెడ్డి పల్లి మండల ప్రజలకు, సంక్రాంతి శుభాకాంక్షలు పోలీస్ శాఖ.

లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జనవరి 11 సంక్రాంతి పండుగను అందరూ కుటుంబాలతో సంతోషంగా జరుపుకోవాలని కోరుకుంటున్నాము. అలాగే మండల ప్రజలందరికీ సంక్రాంతి ముందస్తు శుభాకాంక్షలు తెలియజేస్తూ

సంక్రాంతి పండుగను అవకాశంగా తీసుకొని ఎవరైనా కోడిపందాలు కానీ, గ్యాంబ్లింగ్ కానీ నాటుసారా మరి ఏ ఇతర అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడినట్లయితే అటువంటి వారిపైన చట్టపరంగా కఠినమైన చర్యలు తప్పవు. లక్కిరెడ్డిపల్లి మండలంలో మఫ్టీ లోను మరియు యూనిఫామ్ లోను పోలీసు వారిని స్పెషల్ పార్టీలు, రూట్ మొబైల్స్ ఏర్పాటు చేయడమైనది. కొంతమంది పర్మిషన్ తీసుకున్నాము అని చెప్పి మిమ్మల్ని మోసగించే ప్రయత్నం చేస్తారు. అటువంటి వారి మాటలు విని మోసపోవద్దు. పండుగ పూట అనవసరంగా కేసులలో పెట్టించుకొని ఇబ్బందులు పడొద్దు మరియు మీ కుటుంబాలను ఇబ్బందులకు గురి కానివ్వద్దు.

మండలంలో ఎక్కడైనా కానీ ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు కోడిపందాలు కానీ గ్యాంబ్లింగ్ కానీ,




నాటుసారా కాని అసభ్యకరమైన డాన్సులు కానీ మొదలగునవి జరిగినా, జరుగుటకు అవకాశం ఉన్నా పోలీసు వారికి 9121100555 నంబర్ కు సమాచారం ఇవ్వవలసిందిగా కోరుతున్నాము. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి.

# జిల్లా ఆర్గనైజేషనల్ సెక్రటరీ గా పెమ్మాక చెన్నకేశవరెడ్డి

## -శుభాకాంక్షలు తెలియజేస్తున్న వైసీపీ శ్రేణులు



జనసముద్రం న్యూస్ జనవరి 11 ( పామిడి ) అనంతపురం వైసీపీ జిల్లా ఆర్గనైజేషనల్ సెక్రెటరీగా పామిడికి చెందిన పెమ్మక చెన్నకేశవ రెడ్డి ఎంపికైనట్లు వైసీపీ కేంద్ర కార్యాలయం నుంచి శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. గతంలో పెమ్మక చెన్నకేశవరెడ్డి గుత్తి మార్కెట్ ఛైర్మన్గా ఉన్నారు. ఈ సందర్భంగా పెమ్మాక చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఇచ్చిన పదవికి న్యాయం చేస్తానని అన్నారు. ఏపీ మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిజేశారు.




Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram